అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :06 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 08 - సెప్టెంబర్- 2025

## బిహార్ అంతర్గత కలహాలపై
# బీజేపీ ఫోకస్

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘ చర్చ
- ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది."



ఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బిహార్‌లో బీజేపీ అంతర్గత కలహాలను చక్కదిద్దడంపై దృష్టి సారించింది. ఆ తర్వాతే మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని యోచిస్తోంది. దీర్ఘకాలంగా జేడీయూ నేత నీతీశ్ కుమార్? ముఖ్యమంత్రిగా ఉండటంతో రాష్ట్రంలో సహజంగా నెలకొన్న వ్యతిరేకత కూడా కమలం పార్టీకి ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే గత వారం దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అంతర్గత కుమ్ములాటలు ముగించడానికి ఆయన సూచనలు చేశారు. "పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు ఉన్నాయి. గతంలో ఉన్నా ఎన్నికల ముందు అవి సర్దుకుపోయేవి. మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోదీ బతికి ఉన్నప్పుడు ఎన్నికల వేళ ఆయన మాటను అందరూ ఆమోదించేవారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది." అని ఓ సీనియర్ నాయకుడు అమిత్‌షాకు ఫిర్యాదు చేశారు.

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు
### రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్



- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

## బీఆర్ఎస్ పై రూటు మార్చిన బీజేపీ
# మోదీ మార్క్ స్కెచ్..!!

- దసరా నుంచి తెలంగాణ కేంద్రంగా కొత్త స్కెచ్ అమలుకు బీజేపీ నాయకత్వం సమాయత్తం అవుతోంది.
- తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది.



హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్ లో పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ - బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి. తమ బలం మరింత గా పెంచుకునేందుకు ఇదే సరైన సమయంగా కమలం పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. పార్టీలో ఇతర పార్టీల కీలక నేతల చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పార్టీ నేతలకు ఢిల్లీ నుంచి దిశా నిర్దేశం అందుతోంది. దసరా నుంచి తెలంగాణ కేంద్రంగా కొత్త స్కెచ్ అమలుకు బీజేపీ నాయకత్వం సమాయత్తం అవుతోంది. మిగతా..2లో

# స్థానిక సమరమే లక్ష్యం..

- 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునే వ్యూహం
- లక్ష మందికి పైగా జనసమీకరణకు పార్టీ ప్రణాళిక
- గతంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే సభ నిర్వహణ




హైదరాబాద్ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# రికార్డుల్ని బద్దలు కొడుతున్న రేవంత్

- సీఎంగా పదవిని చేపట్టిన కొద్దిరోజుల పాటు ఆయనకు ఎదురైన చికాకులు..
- తెలుగు రాష్ట్రాలకు సరికొత్త అనుభూతిని సీఎంగా పరిచయం చేస్తున్నారు.
- మన పని మనం చూసుకుందాం.. సీఎంను డిస్ట్రబ్ చేయటం ద్వారా తమకే నష్టమన్న విషయాన్ని వారు గుర్తిస్తున్నారు.


మిగతాది 2లో



కొన్నిసార్లు అంతే. పెద్దగా అంచనాలు లేనోళ్లు అత్యున్నత స్థానాలకు చేరితే వారి తీరు వేరుగా ఉంటుంది. అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ మరో ఉదాహరణగా మారుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో పుట్టి.. పెరిగి.. తమను తాము నిరూపించుకున్న ఎంతో మంది ఉన్నప్పటికి వారికి దక్కని ముఖ్యమంత్రి పోస్టు పార్టీలో చేరిన అతి తక్కువ వ్యవధిలోనే సొంతం చేసుకోవటం రేవంత్ సమర్థతకు.. సామర్థ్యానికి ఒక నిదర్శనంగా చెప్పాలి. సీఎంగా పదవిని చేపట్టిన కొద్దిరోజుల పాటు ఆయనకు ఎదురైన చికాకులు.. చిక్కులు అన్ని ఇన్ని కావు. ముఖ్యమంత్రి పదవిలో ఇప్పుడిప్పుడే కుదురుకుంటున్న ఆయన.. ఇంకా పాలన మీద పట్టు రాలేదనే చెప్పాలి.అయితే..వ్యక్తిగతంగా మాత్రం ఆయన తన సత్తా చాటుతున్నారు. వ్యవస్థగా చేయలేని ఎన్నో పనుల్ని ఆయన వ్యక్తిగా చేస్తున్నారు. తన ఇమేజ్ ను అంతకంతకూ పెంచుకోవటమే కాదు.. తెలుగు రాష్ట్రాలకు సరికొత్త అనుభూతిని సీఎంగా పరిచయం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్నోళ్లు ఆకాశం నుంచి ఊడిపడినట్లుగా వ్యవహరించటం.. అంతకు ముందు వరకు తాము సాదాసీదా అన్న విషయాన్ని వదిలేసి.. పదవిలో ఉన్న రోజులు ఎవరికి అందుబాటులోకి రాకుండా..

## విదర్భ నుంచి 450 కిలోమీటర్లు ప్రయాణించిన పులి

- మహారాష్ట్రలోని యెడ్షి రామ్లింగ్ ఘాట్ అభయారణ్యంలో స్థిర నివాసం
- పట్టుకునేందుకు 75 రోజులు ప్రయత్నించినా అధికారులకు చిక్కని వైనం
- తన ప్రయాణంలో తెలంగాణలోని ఆదిలాబాద్‌ను కూడా దాటిన పులి
- స్థానికంగా పులిని 'రామ్లింగ్' అని పిలుస్తున్న అటవీ సిబ్బంది



ఓ పులి ఏకంగా 450 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం చేసి, దశాబ్దాలుగా పెద్ద పులుల జాడ లేని ఓ చిన్న అభయారణ్యాన్ని తన నివాసంగా ఎంచుకుంది. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతం నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ పులి, తెలంగాణలోని ఆదిలాబాద్ మీదుగా ప్రయాణించి చివరకు ధరాశివ్ జిల్లాలోని యెడ్షి రామ్లింగ్ ఘాట్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో స్థిరపడింది. యవత్మాల్ జిల్లాలోని టిపేశ్వర్ అభయారణ్యం నుంచి బయలుదేరిన

## ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

- అమెరికా ఔట్‌సోర్సింగ్‌పై ట్రంప్ విధానాలతో ఐటీ రంగంలో ఆందోళన
- రంగంలోకి దిగిన కేంద్రం.. విదేశీ కంపెనీలతో, ప్రభుత్వాలతో చర్చలు
- ఐటీ ఉద్యోగాలను కాపాడతామని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ భరోసా
- సేవలపైనే కాకుండా, దేశీయ తయారీ రంగంపైనా ప్రభుత్వం దృష్టి
- ఈ ఏడాది ఐటీ రంగంలో మంచి వృద్ధి ఉంటుందన్న నాస్కామ్ అంచనా
- కొత్తగా లక్షకు పైగా ఉద్యోగాలు వస్తాయని నివేదిక వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు మిగతా..2లో

# సూపర్ సిక్స్-సూపర్ హిట్....

## ఈ నెల 10న అనంతపురంలో కూటమి పార్టీల భారీ సభ

- అనంతపురంలో ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి బహిరంగ సభ
- ఈ నెల 10న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో కార్యక్రమం
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 15 నెలల పాలన విజయాలను ప్రజలకు వివరించేలా ఏర్పాట్లు
- అధికారంలోకి వచ్చాక మూడు పార్టీల మొదటి ఉమ్మడి సభ
- రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న కూటమి శ్రేణులు


మిగతాది 2లో

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు తొలిసారిగా ఉమ్మడి బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఎన్నికల హామీ అయిన 'సూపర్ సిక్స్' పథకాల అమలు విజయవంతం కావడంతో, ఈ విజయాన్ని ప్రజలతో పంచుకునేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ సభకు అనంతపురం వేదిక కానుంది. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్‌లో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో ఈ సభను నిర్వహించనున్నారు. 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 నెలల తర్వాత కూటమిలోని మూడు పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలి ఉమ్మడి సభ

## రాష్ట్రపతికి ప్రధాని బ్రీఫింగ్
## మోదీ పాటిస్తున్న సంప్రదాయం..

- విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని మోదీ భేటీ
- ప్రతి పర్యటన తర్వాత రాష్ట్రపతికి వివరించడం మోదీకి అలవాటు
- మోదీ తీరును రాజీవ్ గాంధీతో పోల్చిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి
- నాటి రాష్ట్రపతి జైల్ సింగ్‌ను రాజీవ్ అవమానించారని ఆరోపణ
- ఆ తర్వాతే రాజీవ్ ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయిందని గురుమూర్తి వ్యాఖ్య
- రాజ్యాంగ వ్యవస్థల పట్ల మోదీ గౌరవాన్ని ఇది చూపిస్తోందని విశ్లేషకుల అభిప్రాయం



ఢిల్లీ : దేశ ప్రధాని ఒక ముఖ్యమైన విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత, ఆ వివరాలను రాష్ట్రపతికి తెలియజేయడం అనేది ఒక గౌరవప్రదమైన సంప్రదాయం. అయితే, ఈ చిన్న ప్రోటోకాల్‌ను పాటించడం, విస్మరించడం మధ్య దేశ రాజకీయాలపై ఎంతటి ప్రభావం ఉంటుందో చరిత్ర స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంప్రదాయాన్ని నిబద్ధతతో పాటిస్తుండగా, ఇదే విషయాన్ని విస్మరించి నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త, తుగ్లక్ పత్రిక సంపాదకులు ఎస్. గురుమూర్తి గుర్తుచేశారు. శనివారం చైనా, జపాన్ పర్యటనల నుంచి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ద్రౌపదీ ముర్ముతో సమావేశమయ్యారు. మిగతా..2లో

విజేత
సోమవారం- 08 - సెప్టెంబర్- 2025

మొదటి పేజీ తరువాయి

# బీఆర్ఎస్ పై రూటు మార్చిన బీజేపీ

తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. బీఆర్ఎస్ లో తాజా పరిణామాలు... ప్రభుత్వం పైన క్షేత్ర స్థాయి ఫీడ్ బ్యాక్ ను బీజేపీ నాయకత్వం సేకరిస్తోంది. దీనికి అనుగుణంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. తాజా పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. ఇతర పార్టీల్లోని ప్రజా బలం ఉన్న నాయకులను చేర్చుకోవడమే కాకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులతో సమన్వయానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈనెల తొమ్మిదిన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించాలని భావిస్తోంది. రాష్ట్ర నేతలతో ఈ నెల 10, 11 తేదీల్లో ఢిల్లీలో కీలక భేటీ జరగనుంది.బీఆర్ఎస్‌లో తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో బలోపేతం అయ్యేందుకు వ్యూహాన్ని రూపొందించనున్నారు. బీఆర్ఎస్ బలహీనపడితే బీజేపీ పుంజుకునేందుకు పూర్తి అవకాశాలున్నాయని పార్టీ అగ్ర నేతలు యోచిస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు పూర్తి కాగానే రాష్ట్ర కమిటీని నియమించి, తెలంగాణలో రాజకీయ కార్యాచరణను పూర్తిగా ఢిల్లీ నుంచే పర్యవేక్షణ చేపట్టాలని భావిస్తున్నారు. ఎంపీలకు, ప్రజా ప్రతినిధులకు కీలక బాధ్యతలు అప్పజెప్పడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పావులు కదుపుతున్నారు. అలాగే, ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని, బీఆర్ఎస్‌లో ప్రజా బలం ఉన్న నాయకులను బీజేపీలోకి ఆహ్వానించాలని డిసైడ్ అయ్యారు. దక్షిణాదిన తెలంగాణ తమకు ముఖ్యమైన రాష్ట్రమని చెబుతున్న నేతలు.. ఈ నెలాఖరులో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# రికార్డుల్ని బద్దలు కొడుతున్న రేవంత్

సభా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క పాల్గొని జన సమీకరణ, సభా ఏర్పాట్లపై చర్చించారు. దీనికి కొనసాగింపుగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరో ముఖ్యమైన సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు సమీపంలోని కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించనున్నారు.

## కామారెడ్డి వేదికనే ఎందుకు ఎంచుకున్నారంటే?

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేశారు. ఆ సమయంలో కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ సభలోనే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య 'బీసీ డిక్లరేషన్' ప్రకటించారు. అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఏ వేదికపై అయితే హామీ ఇచ్చారో, అదే వేదికపై నుంచి విజయోత్సవ సభ జరపడం ద్వారా బీసీ వర్గాలకు బలమైన సందేశం పంపవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

# గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

హైదరాబాద్ : రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# బిహార్ అంతర్గత కలహాలపై బీజేపీ ఫోకస్?

మరోవైపు నేతల ఫిర్యాదులు విన్న అగ్రనేత అమిత్ షా, పార్టీ, కూటమిలో ఐక్యత ఉండాలని సూచించారు. కార్యకర్తలు, మద్దతుదారులు అంతా కలిసి ఉన్నట్లు ఓటర్లకు చూపించాలని హితవు పలికారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం బ్లూ ప్రింట్‌ను అమిత్ షా నేతలకు ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా బూత్ స్థాయిలో ఎన్డీయేను బలోపేతం చేయాలని సలహా ఇచ్చారు. ప్రతి పంచాయతీ నాయకుడు కనీసం 50 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించాలని, భవిష్యత్తులో ఏమి చేస్తారో వెల్లడించాలని తెలిపారు. గత బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ సారి తమ సీట్లలో కొన్నింటిని మిత్రపక్షాలతో ఇచ్చిపుచ్చుకోవాలని అనుకుంటుంది. ఇక ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వకూడదని యోచిస్తోంది. దీంతో పాటు ఆరు రాష్ట్రాలకు చెందిన పార్టీ ఇన్‌ఛార్జులు బిహార్‌లోనే ఉంటూ వ్యూహాలను అమలు చేయనున్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, గుజరాత్, మహారాష్ట్ర, మణిపుర్ నుంచి వీరు రానున్నారు. అలానే ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా నేతలు కూడా 10వ తేదీన బిహార్ చేరుకొని రాష్ట్రంలో ప్రజలను కలుస్తారని ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి ప్రేమ్ రంజన్ వెల్లడించారు. సీట్ల పంపకాలపై చర్చలు సెప్టెంబర్? 15 తర్వాత ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ మధ్యలో దుర్గా పూజ, నవరాత్రుల నేపథ్యంలో ఇవి ఆలస్యం కానున్నాయి. మిత్ర పక్షాల మధ్య ఎలాంటి సమస్య లేవు. జేడీయూ, బీజేపీ రెండు పార్టీలు దాదాపు సమాన సంఖ్యలో పోటీ చేస్తాయి. ఆ తర్వాత లోక్? జనశక్తి పార్టీ మూడో స్థానంలో చివర్లో హిందూస్థాన్ అవామ్ మోర్చాకూ సీట్లు దక్కనున్నాయి.

## - జేడీయూ సీనియర్? నేత

ప్రస్తుతం ఎన్డీఏలో బీజేపీతో పాటు ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్ పార్టీ జేడీయూ, కేంద్ర మంత్రి చిరాగ్ పాశవాన్?కు చెందిన లోక్? జనశక్తి పార్టీ (రామ్? విలాస్?), హిందూస్థానీ అవామ్? మోర్చా సెక్యూలర్? పార్టీలు ఉన్నాయి.

# సూపర్ సిక్స్-సూపర్ హిట్..

ఇదే కావడంతో దీనికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ తో పాటు బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు. గత 15 నెలల తమ పాలనలో సాధించిన విజయాలను, ముఖ్యంగా ఎన్నికల హామీల అమలు తీరును ప్రజలకు వివరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ వివరాలతో పాటు, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, సుపరిపాలన అందించడం వంటి అంశాలను ప్రజల ముందు ఉంచనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యేలా కూటమి నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో చారిత్రాత్మక విజయం సాధించిన ఎన్డీఏ కూటమి, తమ ఐక్యతను, పాలన పటిమను చాటిచెప్పేందుకు ఈ సభను ఒక అవకాశంగా భావిస్తోంది.

## ఇకపై ఆ స్కూళ్లల్లో పుస్తకాలు ముందు పెట్టుకొని పరీక్ష రాయొచ్చు..

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులపై చదువుల ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పరీక్షలు, మూల్యాంకన వ్యవస్థను సంస్కరించాలని విద్యావేత్తల అభిప్రాయం. కేవలం విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా విశ్లేషణ, తార్కిక ఆలోచన, సృజనాత్మకతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉంది. జాతీయ పాఠశాల విద్యా పాఠ్య ప్రణాళిక చట్టం- 2023, జాతీయ విద్యా విధానం- 2020లు సైతం విద్యార్థుల మూల్యాంకన ప్రక్రియను సంస్కరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి. ఈ క్రమంలో ఒత్తిడి లేని వాతావరణంలో పరీక్షలు నిర్వహించడానికి ఓపెన్ బుక్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఇటీవల సీబీఎస్సీ 9వ తరగతికి ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు.

గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల ఆరాధ్యుడు..

ఈ విధానంలో విద్యార్థులు పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాలకు పుస్తకాలు, నోట్స్, అధ్యయన సామగ్రిని అనుమతిస్తారు. విద్యార్థులు వాటిని చూసి సమాధానాలు రాయొచ్చు. అయితే పరీక్షల్లో వచ్చే ప్రశ్నలు కూడా విద్యార్థి సమస్యా పరిష్కార శక్తి, సృజనాత్మకత, ప్రాక్టికల్ అప్లికేషన్, తార్కిక ఆలోచనా పద్ధతిని బేరీజు వేసేలా ఉంటాయి. ఈ విధానం సీబీఎస్సీ అనుబంధ పాఠశాలలో అమలు చేయనున్నారు. ఇప్పుడు రాష్ట్ర బోర్డులు సైతం ఆ దిశగా ఆలోచిస్తున్నాయి. ఇప్పటికే విద్యార్థుల మూల్యాంకన పద్ధతులను ఆధునీకరించే ప్రయత్నంలో, కేరళ పాఠశాలల్లో ఓపెన్ బుక్ పరీక్షలను అమలు చేయడాన్ని పరిశీలిస్తోంది.

తాగొచ్చి భార్యను కొట్టడం రొమాన్స్ అవుతుందా.. సినిమాల్లో ఇలాంటి పాటలా రాసేది?

విద్య వ్యాపారానికి అడ్డుకట్ట!

భారతదేశ పాఠశాల విద్యా వ్యవస్థ పరీక్షలు, బట్టీపట్టిన అభ్యాసం చుట్టే తిరుగుతుంది. చదువుల ఒత్తిడికి ప్రధాన కారణం పరీక్షలేననీ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. వీటిని తట్టుకోలేక దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని అరికట్టడానికి విద్యాసంస్థల్లో విద్య కౌన్సిలర్లను నియమించాలని సూచించింది. ఈ క్రమంలో ఓపెన్ బుక్ ఎగ్జామ్ విధానం తీసుకురావడం కొంత ఉపశమనం కల్పించే అంశం. పరీక్షలు అంటే ఒత్తిడి, భయం లేని పద్ధతి ఇదీ. విషయాన్నీ కంఠస్థం చేయాల్సిన అవసరం లేదు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌ను నిరోధించవచ్చు. అలాగే విశ్లేషణ నైపుణ్యాలు, విమర్శనాత్మక దృక్పథం, సృజనాత్మక ఆలోచనలకు పెద్దపీట వేస్తుంది. వాస్తవంగా సీబీఎస్సీ ఓపెన్-బుక్ అసెస్‌మెంట్ తీసుకురావడం ఇదేం తొలిసారి కాదు. 2014లో వివిధ సబ్జెక్టులలో 9, 11 తరగతులకు ఓపెన్ టెక్స్ట్-బేస్డ్ అసెస్‌మెంట్ ను ప్రవేశపెట్టింది.

# ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

మొదటి పేజీ తరువాయి



కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

# రాష్ట్రపతికి ప్రధాని బ్రీఫింగ్: మోదీ పాటిస్తున్న సంప్రదాయం..

మొదటి పేజీ తరువాయి



చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు వివరాలను, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో జరిపిన ద్వైపాక్షిక చర్చల సారాంశాన్ని ఆయన రాష్ట్రపతికి వివరించారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి విదేశీ పర్యటన అనంతరం రాష్ట్రపతికి ఇలా బ్రీఫింగ్ ఇవ్వడాన్ని మోదీ ఒక నియమంగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్. గురుమూర్తి 'ఎక్స్' వేదికగా చేసిన ఒక పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమైంది. "ప్రధాని మోదీ విదేశీ పర్యటనల తర్వాత రాష్ట్రపతికి బ్రీఫింగ్ ఇచ్చే ఈ ప్రోటోకాల్‌ను చూసినప్పుడల్లా, నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తనను ఎలా అవమానించారో అప్పటి రాష్ట్రపతి జైల్ సింగ్ నా వద్ద కన్నీళ్లు పెట్టుకున్న రోజులు గుర్తొస్తాయి. అహంకారంతో వ్యవహరించిన రాజీవ్ తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నారు" అని గురుమూర్తి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ తీరుతో తీవ్రంగా నొచ్చుకున్న జైల్ సింగ్, ప్రధానికి తన ఆవేదనను తెలియజేస్తూ ఒక లేఖ రాయడానికి తన సహాయం కోరారని గురుమూర్తి గుర్తుచేసుకున్నారు. తాను రాసిన ఆ లేఖను 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సంపాదకీయ సలహాదారు ముల్గావ్‌కర్ మెరుగుపరిచారని, అది 1987 మార్చి 31న ప్రచురితమైందని తెలిపారు. "ఆ లేఖ రాజీవ్ ప్రభుత్వంపై పేలిన మొదటి బాంబు. ఆ తర్వాత వారం రోజులకే ఫెయిర్‌ఫ్యాక్స్, ఆ వెంటనే హెచ్‌డీడబ్ల్యూ లంచాల కుంభకోణం, ఆపై వీపీ సింగ్ రాజీనామా, కొద్ది రోజులకే బోఫోర్స్ బాగోతం బయటపడ్డాయి. కేవలం 40 రోజుల్లో జరిగిన ఈ పరిణామాల నుంచి రాజీవ్ గాంధీ మళ్లీ కోలుకోలేకపోయారు" అని గురుమూర్తి వివరించారు. రాజీవ్ గాంధీ యాంలో దేశంలోని రెండు అత్యున్నత రాజ్యాంగ పదవుల మధ్య ఏర్పడిన అగాధం తీవ్ర సంక్షోభానికి దారితీసింది. దీనికి భిన్నంగా, ప్రధాని మోదీ తన హయాంలో రాష్ట్రపతులుగా ఉన్న రామ్‌నాథ్ కోవింద్ నుంచి నేటి ద్రౌపదీ ముర్ము వరకు అందరితోనూ రాజ్యాంగబద్ధమైన గౌరవాన్ని, సామరస్యాన్ని కొనసాగిస్తున్నారు. ఇది కేవలం మర్యాదపూర్వక చర్యే కాదని, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని నిలబెట్టే ఒక ముఖ్యమైన సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారం అనేది అహంకారంతో కాకుండా, వినయం, నిబద్ధతతో ముడిపడి ఉంటుందనడానికి ఇది నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.

# విదర్భ నుంచి 450 కిలోమీటర్లు ప్రయాణించిన పులి



మొదటి పేజీ తరువాయి

ఈ మూడేళ్ల పులి, గతేడాది డిసెంబర్‌లో ఇక్కడికి చేరిందని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. టిపేశ్వర్‌లో తీసిన పాత ఫొటోలతో, యెడ్షిలో ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్‌లలో రికార్డయిన చిత్రాలను పోల్చి చూడగా, ఇది అదే పులి అని నిపుణులు నిర్ధారించారు. తన ప్రయాణంలో ఈ పులి తెలంగాణలోని ఆదిలాబాద్‌తో పాటు మహారాష్ట్రలోని నాందేడ్, అహ్మద్‌పూర్ ప్రాంతాలను దాటినట్లు అధికారులు వివరించారు. స్థానిక అటవీ సిబ్బంది ఈ పులికి సమీపంలోని ప్రసిద్ధ శివాలయం పేరు మీదుగా 'రామ్లింగ్' అని పేరు పెట్టారు. కేవలం 22.50 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ అభయారణ్యం పులి నివాసానికి చాలా చిన్నది. దీంతో ఇది సమీపంలోని బార్షి, భూమ్, తులజాపూర్ వంటి ప్రాంతాలకు కూడా వెళ్తోందని రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ అమోల్ ముండే తెలిపారు. అయితే ఇప్పటివరకు మనుషులపై దాడి చేయలేదని ఆయన స్పష్టం చేశారు. అడవి పందులు, సాంబార్ జింకలు వంటి వేట జంతువులు పుష్కలంగా ఉండటంతో 'రామ్లింగ్' ఇక్కడ సౌకర్యంగానే ఉంటోంది. ఈ పులికి కాలర్ అమర్చి, సహ్యాద్రి టైగర్ రిజర్వ్‌కు తరలించేందుకు అటవీ శాఖ ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 75 రోజుల పాటు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. డ్రోన్లను సైతం ఉపయోగించినా, ఆపరేషన్ సమయంలో ఈ పులి కేవలం రెండు, మూడు సార్లు మాత్రమే కనిపించిందని అధికారులు తెలిపారు. తనను తాను దాచుకోవడంలో ఇది చాలా నైపుణ్యం కలదని వారు పేర్కొన్నారు. 1971 తర్వాత మరాఠ్వాడా ప్రాంతంలోకి ప్రవేశించిన నాలుగో పులి ఇదని అధికారులు చెబుతున్నారు. దశాబ్దాల తర్వాత ఒక పులి ఈ ప్రాంతంలో స్థిరపడటం ఇక్కడి అడవి ఆరోగ్యంగా ఉందనడానికి సూచిక అని వారు అభిప్రాయపడుతున్నారు. రైతులు పంటల రక్షణకు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు, జనసంచారం మినహా ఈ పులికి పెద్దగా సవాళ్లు లేవని, దాని కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అమోల్ ముండే వివరించారు.

# భారత్, అమెరికా ఫ్రెండ్స్?

# కానీ మన దేశానికి మాత్రం మోదీ శత్రువే: ఖర్గే

## మోదీపై ఖర్గే కీలక వ్యాఖ్యలు

ఢిలి : భారత ప్రధాని నరేంద్ర మోదీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోదీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోదీ- ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. "మీరు(మోదీ) మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలను రక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీ స్నేహం ద్వితీయం" అని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు.

## 8ఏళ్లుగా హింసిస్తోంది!

సవరించిన జీఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. "మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జీఎస్టీ శ్లాబులను సవరించారు" అని ఆయన పేర్కొన్నారు.

## ఇప్పుడు మోదీ ప్రవేశించారు!

చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోదీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోదీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోదీ మద్దతును దుర్వినియోగం చేయడానికి అది



అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్ అధ్యక్షుడు. "దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం" అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడం ద్వారా భారత్ అంతర్జాతీయ ఖ్యాతిని మోజీ దెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. "'ట్రంప్ నా స్నేహితుడు', 'ఫిర్ ఏక్ బార్ ట్రంప్' (ట్రంప్, మరోసారి) అని చెప్పడం ద్వారా ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారు" అని ఆరోపించారు. బిహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించారు. "మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు- వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. 'ఓట్ల చోరీ' అంశం కూడా మా ప్రధాన ఎజెండా" అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం మంచిదేనని తెలిపారు. "మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది. నేను దానిని స్వాగతిస్తున్నాను" అని ఆయన తెలిపారు.

అక్షర విజేత
సోమవారం-08-సెప్టెంబర్- 2025

# స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**అక్షర విజేత ఖమ్మం:–** స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జెడ్పిటిసి వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీనిపై జిల్లా స్థాయిలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 8న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వినాయక నిమజ్జనంలో ఘనంగా ఉట్లు కొట్టే కార్యక్రమం


## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–** ఎలిమినేడు గ్రామంలో వినాయక నిమర్జనంలో భాగంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమం ఘరానా వైభవంగా నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో వినాయక నిమజ్జనంలో భాగంగా శనివారం రాత్రి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొట్టాల మహేందర్ అధ్యక్షతన ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లడ్డు వేలం పాటలో పెద్ద లడ్డు నరసింహ్మ 40,500/– రూపాయలకు దక్కించుకున్నారు. రెండవ లడ్డు చిన్న లడ్డు ఆశన్న గారి భాష 17వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సేవకుడు బజారు బిక్షపతి మాట్లాడుతూ... ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గత 19 సంవత్సరాలుగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తూ ప్రతి సంవత్సరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల్లో ఐక్యమత్యంతో పాటు భక్తిని పెంచుతూ కుల, మతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఇక్యే మహేందర్, అరిగి శేఖర్, మన్నే శ్రీకాంత్, ఆర్. నాగరాజు, శ్రీకర్, సృజయ్, సాయి, గ్రామ ప్రజలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి



**అక్షర విజేత గజ్వేల్ :** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన జగదేవపూర్ మండల కేంద్రం లో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగదేవపూర్ గ్రామానికి చెందిన రాగుల రాములు రోజు లాగానే తన గేదేను వెంకటేశ్వర రైస్ మిల్లు వద్ద గడ్డి మెపడానికి వెళ్ళాడు,గడ్డి మేస్తున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ వైరు కు తగిలి పాడి గేదె మృతి చెందింది.పడిగేదే విలువ సుమారు 1,లక్ష 20 వేల విలువ గల గేదె చనిపోయిందంటూ రైతు రాగుల రాములు రోదించారు.తనది నిరుపేద కుటుంబం అని ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు వేడుకున్నారు.

# ఉద్యమాలకు పెన్షనర్లు సిద్ధంకండి

## జిల్లా పరిషత్ లో ఎస్ జి పిఏటి జిల్లా సమావేశయి


## ఎస్ జి పిఏటి నేత పరిశపుల్లయ్య



**అక్షర విజేత ఖమ్మం:–** ఉద్యమాలు,పోరాటాలతో పెన్షనర్లు సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, రాబోయే కాలంలో ఉద్యమాలకు, పోరాటాలకు పెన్షనర్లు సిద్ధంకావాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు. ఆదివారం నాడు కృషిభవన్ లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి పరిశపుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ, మంగళవారం నాడు ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరం(దుగ్గినేని సత్యనారాయణరావు హాల్)లో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశం పెన్షనర్ల ప్రధాన సమస్యలను చర్చిస్తుందని, ఉద్యమాలు, పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను చిన్నచూపు చూస్తున్నదని, పెన్షనర్ల బకాయిల చెల్లింపు, పెండింగ్ డి. ఆర్. మంజూరు, పిఆర్సి అమలు, పెన్షనర్లకై ప్రత్యేక డైరెక్టరేటు, నగదు రహిత హెల్త్ కార్డులతో వైద్యం తదితర డిమాండ్లు గురించి జిల్లా కౌన్సిల్ చర్చిస్తుందని పరిశపుల్లయ్య తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్, ఉపాధ్యక్షులు బికృష్ణకుమారి,పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, పివీరభద్రరావు, పీవిఆర్కెప్రసాదరావు, బెల్లంరాధాకృష్ణ, కామారపు శ్రీనివాసరావు, నాగెల్లి యుగంధర్, యం. మల్లిఖార్జున రావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడికి సన్మానంలి



**అక్షర విజేత :** నారాయణ పేట జిల్లా/ఊట్కూర్ ఊట్కూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఈ నారాయణ టీచర్ ని అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొక్కు శంకర్ మరియు నర్సింగప్ప టీచర్ గురునాథ్ టీచర్ జోగిని వ్యవస్థ వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకురాలు హాజమ్మ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం చాలా సంతోషకరమని చెప్పారు అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో అనేకమైన సేవా కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సరళంగా అర్థమయ్యే పద్ధతిలో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరించినటువంటి వ్యక్తి సార్ అని అన్నారు. నారాయణ సార్ 1995లో ఉపాధ్యాయ వృత్తిలో చేరడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆయన విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు ఎందరో కూడా ప్రభుత్వ ఉద్యోగాలు పొంది దేశ రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి భరత్,అశోక్ టీచర్, కొండన్ గోపాల్ మాజీ ఉప సర్పంచ్, ఆర్ హనుమంతు,నారాయణ,సురేష్ అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు దశరథ్,కమిటీ సభ్యులు నరసింహులు,తిమ్మప్ప . సాయిలు,శీను,లావరీ బలరాం,పరుశురాం, తదిత యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం .

# ప్రజాస్వామ్యం కోసం వేదిక ఇచ్చారు స్పందన ఎక్కడ?









ప్రభుత్వాన్ని మనం ప్రజల సేవకుడిగా చూడాలని నేర్పారు. దేశ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని అందించాల్సిందేనని భావిస్తాం. అందుకే ప్రతి కుటుంబం తన ఆదాయంలో కొంత భాగాన్ని పన్నుల రూపంలో చెల్లించి, ప్రభుత్వంపై నమ్మకంతో జీవిస్తోంది. తన సమస్యను చెప్పుకునేందుకు, తన కష్టాలను వినిపించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేదికలు ఉన్నాయని నమ్ముతూ ముందడుగు వేస్తుంది. గ్రామాల్లో నీటి సమస్య వచ్చినా, పట్టణాల్లో విద్యుత్ నిలిచిపోయినా, ఆసుపత్రిలో మందులు అందక బాధపడుతున్నా, స్కాలర్షిప్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా ఇలా ఎన్ని సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఈమెయిల్ ఐడీలు, టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశారు. కానీ వాటి వలన ఎటువంటి స్పందన ఉండటం లేదు ఫిర్యాదు చేసిన తర్వాత రోజులు, వారాలు గడిచినా పరిష్కారం లేకపోవడం అనుభవంగా మారుతోంది. సమస్య ఎక్కడికి వెళ్లిందో కూడా తెలియని పరిస్థితులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సేవలు పేరు కోసం మాత్రమేనా? సమస్యను వినేందుకు ఉన్న నెంబర్లు కేవలం రూపకల్పనగా మిగిలిపోయాయా? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి మనసులో కలుగుతున్నాయి.ప్రజల బాధను పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యాలయాలు వ్యవహరించడంతో నమ్మకం క్రమంగా తగ్గుతోంది. ప్రతి వ్యక్తి చెల్లించే పన్నుల ద్వారా ప్రభుత్వ సేవలపై ఆధారపడుతూ జీవిస్తాడు. అలాంటి సమయంలో స్పందన లేకపోతే నిరాశ ప్రభుత్వం పై నమ్మకం పోతుంది.అలాంటప్పుడు సమస్యను పరిష్కరించుకునేందుకు మధ్యవర్తులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, వ్యవస్థపై అసహనం పెరిగి, సామాజిక సంక్షోభంగా మారుతుంది.ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో మాత్రమే పరిమితం కాదు. రోజువారీ సేవల ద్వారా, సమస్యలపై స్పందించే విధానాల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. అధికారుల పని కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు ప్రజల మాట విని, తక్షణంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవడం ముఖ్యమైన బాధ్యత. ఒక ఫోన్ కాల్కు కూడా సమాధానం అందని పరిస్థితిలో ఉన్న కార్యాలయాలు ప్రజల సమస్యలను పరిష్కరించగలవా? అనే ప్రశ్న ఎన్నో చోట్ల మారుమ్రోగుతోంది.స్పందించకపోవడం వల్ల ప్రజలు అసహనంతో నిండిపోతున్నారు. మధ్యవర్తుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సేవలపై విశ్వాసం తగ్గిపోతోంది. ఇది వ్యక్తిగత సమస్యగానే కాదు, సమాజ స్థాయిలో ప్రభావాన్ని చూపే పెద్ద సంక్షోభంగా మారుతోంది. న్యాయంగా సేవలు అందకపోతే సామాజిక అసమానతలు, అసంతృప్తి, నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉంది.ప్రభుత్వానికి ప్రజల నుండి వినిపిస్తున్న సమస్యను వినాలి సమస్యను తెలిపిన తర్వాత కనీసం స్పందన ఇవ్వడం కూడా కష్టంగా మారితే, ప్రభుత్వం నిజంగా ప్రజల కోసం పనిచేస్తుందా? పేరు కోసం మాత్రమే ఈ సేవలను అందిస్తున్నదా? అనే ప్రశ్నలు సామాన్యుల మనసుల్లో కలుగుతున్నాయి. ఫిర్యాదులను సమయానికి స్వీకరించేలా, పారదర్శకంగా వాటి స్థితిని తెలియజేసేలా వ్యవస్థను బలపరచాలి. అందుబాటులో ఉన్న నెంబర్లు పనిచేస్తున్నాయా? సమాధానాలు అందుతున్నాయా? సమస్యలను వినేందుకు అధికారులు శ్రద్ధ చూపుతున్నారా? అన్నది కేవలం కార్యాలయాల పనిగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి గౌరవం పెరుగుతుంది. ప్రజలు కూడా నమ్మకంతో ముందడుగు వేయగలరు.ఇప్పటికైనా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి, ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించేలా వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉంది.ప్రజల మాట వినాలి టోల్ ఫ్రీ నెంబర్లు కు మెయిల్స్ కి వెంటనే స్పందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అప్పుడే ప్రభుత్వం నిజమైన సేవకుడిగా నిలబడగలదు. లేనిపక్షంలో నిరాశతో ప్రభుత్వంపై నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. సోరుపాక అనిల్ కుమార్ కాకతీయ విశ్వవిద్యాలయం

# బి ఆర్ ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రెస్ మీట్








## నదులకు నడక నేర్పిన నాయకుడు

## కేసీఆర్,గోదావరికి ఎదురీత నేర్పిన నాయకులు

## కేసీఆర్. రాకేష్ రెడ్డి

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్, ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం :** భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో స్థానిక నాయకత్వం తో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడానికి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంగింది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు కుళ్లిపోయింది కాంగ్రెస్ వాళ్ళ కళ్ళు. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు తవ్వితే, కేసీఆర్ గొలుసుకట్టు రిజర్వాయర్ లు నిర్మించారు.ఖమ్మం మంత్రులు కాళేశ్వరం మీద మాట్లాడే ముందు మీ జిల్లాలో ఉన్న భక్త రామదాసు, సీతారామ ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలి.కాళేశ్వరమే కూలిపోతే మల్లసాగర్ లో నీళు ఎక్కడివి, హైదరాబాద్ లో తాగునీరు ఎక్కడిది.ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించాము. ఒకనాడు తెలంగాణ రాష్ట్రం కరువుతో, కష్టాలు, కన్నీళ్ళతో గోస పడింది. కేసీఆర్ ఒక ఇంటిపెద్దగా, ఉద్యమకారుడిగా, తెలంగాణ సాధించిన వ్యక్తిగా ఒక యజ్ఞం చేసినట్టు చేసి కృష్ణా, గోదావరి నీళ్ళను తెలంగాణ పంట పొలాలకు మళ్లించాలని కృషి చేశారు. అందులో భాగంగా పుట్టిందే కాళేశ్వరం ప్రాజెక్ట్.ఆనాడు తలాపున గోదావరి నది పారుతున్నప్పటికీ తాగడానికి కూడా నీళ్లు లేని దుస్థితి. కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం వద్ద 281 టీఎంసీ ల నీటి లభ్యత ఉండటం వల్ల తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు తరలించడం జరిగింది. ప్రాణహిత, గోదావరిని ఒడిసిపట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రూపొందించడం జరిగింది. కానీ, మేడిగడ్డ దగ్గర 2 పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరమే కుంగిందని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ప్రచారం చేస్తున్నారు. కానీ, ఇప్పటికి సుమారు సముద్ర మట్టానికి 100 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తున్నప్పటికి చెక్కు చెదరడం లేదు.కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద 93 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తే మోటార్లు ప్రారంభించి నీటినిఎత్తిపోయవచ్చు. గతంలో లాగే, ఇప్పుడు కూడా అన్నారం, మేడిగడ్డ, సుందిల్ల లో అన్ని గేట్లు ఎత్తేసి అన్ని పంప్ లను పడావు పెట్టిల్లు. తత్ఫలితంగా గత యాసంగి లో నీళ్లకు ప్రజలు గోస పడ్డారు.కాళేశ్వరం పై అనేక అపోహలు, కాంగ్రెస్ బురద రాజకీయం, అసెంబ్లీలో చర్చ, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నేపథ్యంలో నిజానిజాలు ప్రజల మధ్య పెట్టాలన్న ఉద్దేశ్యం కేటీఆర్, హరీష్ రావు సూచనలతో గత నెల 28, 29, 30 తేదీల్లో మేము మూడు రోజుల పాటు మొత్తం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను సందర్శించి రావడం జరిగింది.ఒక్క మేడిగడ్డ తప్ప మిగతా అన్ని కంపోనెంట్ లు చెక్కుచెదరకుండా ఉన్నాయ్. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 2005 ప్రారంభించినప్పటికీ కేసీఆర్ పంథానికి పోకుండా కాళేశ్వరం లో అంతర్భాగం చేసి పూర్తి చేసి వాడుకలోకి తెచ్చారు. ఎల్లంపల్లి నుండి నీటిని ట్విన్ టన్నెల్ ద్వారా నంది మేడారం పంప్ హౌస్ కు అక్కడి నుండి గాయత్రి పంప్ హౌస్ నుండి ఎస్ ఆర్ ఎస్ పి వరద కాలువను కలుపుకొని కెనాల్ ద్వారా మిడ్ మానేరు రిజర్వాయర్ కు తరలించడం జరిగింది.మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ అక్కడి నుండి మల్లన్న సాగర్ కు అటు నుండి కొండ పోచమ్మ, గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్ కు బాహుబలి మోటార్ల ద్వారా తరలించడం జరిగింది.ఇదంతా చూస్తుంటే కేసీఆర్ నదులకు నడకనేర్పిన నాయకుడని ఎందుకు అన్నారో అర్థం అయింది.కేసీఆర్ కాళేశ్వరం ద్వారా గోదావరికి ఎదురీత నేర్పి, రివర్స్ పంపింగ్ ద్వారా తెలంగాణ బీళ్లకు మళ్ళించిన తీరు సంకల్ప బలం ఉంటే సృష్టికి సైతం ప్రతిసృష్టి చేయవచ్చని రుజువైంది. అందుకే వారు నదులకు నడకనేర్పిన నాయకుడు. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మిస్తే, కేసీఆర్ గారు గొలుసుకట్టు రిజర్వాయర్ లు నిర్మించారు. ఒక్కోదశలో నీటిని ఒడిసిపట్టి ఎగువకు తరలించారు. కాళేశ్వరం పర్యటనలో మాకు మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ లలో ఒక్కో పిల్లర్ ఒక్కో తెలంగాణ అమరవీరిడికి స్మారక స్థూపంలా కనిపించింది.ఈ ప్రాంత గోస తీరాలి, ఈ కరువును పారాదోలాలి, బీడుపడ్డ ఈ తెలంగాణ పచ్చబడాలి, ఆకలి కేకల తెలంగాణ అన్నపూర్ణ తెలంగాణ కావాలి, తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగు రావాలని, ప్రాణాలు పణంగా పెట్టి ఆఖరికి అమరులైన అమరవీరులకు ఒక్కో స్థూపం లాగా కేసీఆర్ ఒక్కో పిల్లర్ ను కట్టించారు. ఒక్కో బాహుబలి మోటార్ ఆ నీళ్ళను ఎగువకు ఎత్తిపోస్తున్న తీరు ప్రత్యేక తెలంగాణ కోసం, సాగునీళ్ల కోసం కేసీఆర్, జయశంకర్ సార్, కాళోజీ, విద్యాసాగర్ రావులు పడ్డ తపన ఆ మోటార్లలో కనిపించింది. పంపులనుండి పరవళ్ళు తొక్కుతున్న గోదావరి జలాలు నాటి సకల జనుల సమ్మెను, జై తెలంగాణ నినాదాలతో సాగిన తీరును తలపించాయి. ఇంతటి గొప్ప కాళేశ్వరం ను విమర్శించడానికి మంత్రులు ఉవ్విళ్లూరుతున్నారు. అసెంబ్లీ లో ఒకరికంటే ఒకరు పోటీపడి ఎగిరెగిరి లేచి మాట్లాడుతున్నారు. ఈ ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల్లో ఇద్దరు ఊకె ఊకె లేచి హరీష్ రావును ప్రశ్నిస్తే మేము గొప్పవాళ్ళం అవుతామని ఆరాటపడుతున్నారు. మీకు నిజంగా దమ్ముంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్ట్ లను పూర్తి చేసి చూపించాలి.కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చెయ్యడం కోసం సీతారామ ప్రాజక్ట్, భక్తరామదాసు రెండు భారీ సాగునీటి ప్రాజెక్ట్ లను 80% పూర్తి చేశారు. మిగతా తోక పనులను పూర్తి చేసి ప్రజలకు నీళ్ళను అందించాలి.కాళేశ్వరం పైన ఖమ్మం ముగ్గురు మంత్రులు విమర్శలు చేసేముందు మిగిలిన మూడేళ్లలో అయినా మిగతా పనులను పూర్తిచేసి ఖమ్మం జిల్లా ప్రజలకు నీరందించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, దోకుపర్తి సుబ్బారావు, మందడపు శంకర్ రావు, పగడాల నరేందర్, కొండల రావు, బలుసు మురళీ కృష్ణ, మహమ్మద్ రఫీ , బెల్లంకొండ గోపి, రాజేష్, అశోక్ సింగ్, షారుక్ అరాఫత్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

## ఆదమరిస్తే అంతే సంగతులు.

## ప్రమాదాలు జరగకముందుకే జాగ్రత్తలు పడితే మంచిదంటున్న గ్రామస్తులు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–** ఆదమరచి దగ్గరగా వెళితే అంతే సంగతులు అన్న విధంగా ఆరుట్ల గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు కనిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా మండలం పంచాయతీ పరిధిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో ఎటు చూసినా ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ లేకపోవడం కనిపిస్తుంది. గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ల దిమ్మెల ఎత్తు తక్కువగా ఉండడంతో వైరులు పసిపిల్లలకు తాకే విధంగా ఉండడం, వాటికి ఎలాంటి రక్షణ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లుగా కనిపిస్తుంది. ఎవరైనా చిన్న పిల్లలు, పశువులు అటుగా వెళ్తే, పెద్దలు కూడా ఆదమరిచి తాకితే అంతే పని అవుతుంది. విద్యుత్ అధికారులు ప్రభుత్వం నుండి నెలనెలా జీతాలు తీసుకుంటూ కనీసం గ్రామాలలో పరిస్థితిని పరిశీలించడానికి కూడా తీరిక లేనంత పనుల్లో ఉన్నారు. ఈ విషయంపై గ్రామస్తులు మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరుగుతే తప్ప స్పందించని అధికారులు, ముందస్తు చర్యలు అందించడంలో వైఫల్యం చెందారని, మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆరుట్ల గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే మంచాల మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, తండాల పరిస్థితి ఇంకెలాదో అర్థం అవుతుంది. ఈ విషయంపై వెంటనే స్పందించి తగు చర్యలు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

# ఘనంగా మీడియా అకాడమీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** కొమురం భీం ఆసిఫాబాద్ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే – ఐ జే యూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ టీయూడబ్ల్యూజే జిల్లా కృష్ణంరాజు జిల్లా సహాయ కార్యదర్శులు దేవునూరి రమేష్ అబ్దుల్ హన్నన్ సంఘం నాయకులు మేకల శ్రీనివాస్ సురేష్ చారి రాధాకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు టి యు డబ్ల్యూ జే ఐజెయు అండగా ఉంటుంది

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు...

కార్యదర్శి బంటు కృష్ణ




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలో జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట్ లో టీయూడబ్ల్యూజే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయనున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణలో జర్నలిస్టుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వనినట్లు తెలిపారు. త్వరలోనే నూతన అక్రిడేషన్లు మంజూరి చేనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం యూనియన్ ఈ నెల మూడో తారీఖున మరణించిన సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బంటు కృష్ణ, జిల్లా యూనియన్ ప్రతినిధులు, దుబ్బాక మల్లారెడ్డి, మర్రెడ్డి, రెబ్బ విజయ్ బత్తుల మల్లికార్జునరావు, రషీద్, ధనియాకుల వెంకటేశ్వర్లు,, భూపతి రాములు గౌడ్, గన్నోజు జనార్ధన చారి, కొండ్ల కృష్ణయ్య, శ్యాం కుమార్, సతీష్, నాగరాజు, పాష జనార్ధన్, వెంకన్న, తండు వెంకన్న, రాజు, జహీర్ ఖాన్, షేక్ అహ్మద్ పాషా పాల్గొన్నారు.

# ప్రభుత్వం రిజర్వేషన్ వంకతో స్థానిక సంస్థల ఎన్నికలను కాలయాపన చేస్తుంది

హైకోర్టు సూచన మేరకు సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలి.

తెలుగుదేశం జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వం స్థానిక ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే ఆస్కారం కనిపించడం లేదు ప్రభుత్వం రిజర్వేషన్ వంకతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పూర్తిగా దాటేస్తూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల నిర్వహణ కొనసాగిస్తూ పాలనపరంగా ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారు అని తెలుగుదేశం జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించి గవర్నర్ కి పంపగా గవర్నర్ కేంద్ర హెూంశాఖకు పంపించి, కేంద్ర హెూంశాఖ వారు రాష్ట్రపతికి పంపించారు. రాష్ట్రపతి దగ్గర ఆమోదం తెలపకుండా పెండింగ్ లో ఉంది కావున ఈ విషయాన్ని బూచిగా చూపుతూ స్థానిక ఎన్నికలను మరింత కాలయాపన చేస్తూ హైకోర్టు విధించిన సెప్టెంబర్ 30 లోపు అన్ని స్థానిక సంస్థలను పూర్తి చేయాలని ఏదైతే ఆదేశాలిచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఎక్కడ ఎన్నికలకు వెళ్తే ప్రజలు తమకు గుణపాఠం చెప్తారని ఆలోచనలతో కేంద్రం మీద, రాష్ట్రపతి మీద పూర్తిగా బాధ్యతలను వేసి ఎన్నికలకు వెళ్లడం లేదు. కానీ ప్రజల అవసరార్థం ప్రభుత్వం తప్పనిసరిగా ఏదైతే సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాలి అని హైకోర్టు చెప్పిందో ఆ లోపు ఎన్నికలను పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# ఏడుపాయల దుర్గమ్మ ఆలయం మూసివేత

నేడు ఉదయం సంప్రోక్షణ-పూజల అనంతరం దుర్గమ్మ దర్శనాలు ప్రారంభం



**అక్షరవిజేత,పాపన్నపేట :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఏడుపాయల రాజగోపురంలో వనదుర్గమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఆదివారం మధ్యాహ్నం12 గంటలకు అర్చకులు,అధికారులు హారతి నైవేద్యం తదంతరం దర్శనాలు నిలిపివేశారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం అమ్మవారికి అభిషేకం అలంకరణ అనంతరం 7.00 గంటలకు భక్తులకు దర్శనాలు ప్రారంభంఅవుతాయని అధికారులు వివరించారు.

# మైనార్టీ బాలికల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

మైనారిటీ బాలికల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు కొరకు దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్




**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణమునందు రింగ్ రోడ్ సెంటర్ లో గల తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల యందు డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.ఇ.ఓ పోస్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆడవాళ్లు మాత్రమే దరఖాస్తు చేసుకోగలరని కోరారు. అర్హత డిగ్రీ, పీ.జీ.డీ.సీ.ఏ సర్టిఫికెట్ తో పాటు అనుభవం ఉండాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడును. అభ్యర్థులు తమ దరఖాస్తులను బయోడేటా తో పాటు, విద్యా అర్హత నకలు, ఆధార్ కార్డు నకలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను నేరుగా పాఠశాలలో ఈ సెప్టెంబర్ నెల 08/09/2025 నుండి 12/09/2025 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమర్పించగలరని కోరారు. ఇతర వివరాలకు 73372 33879 నెంబర్ కు సంప్రదించగలరు. ప్రిన్సిపాల్ టి. సంగీత మైనారిటీ బాలికల పాఠశాల అశ్వారావుపేట.

# లంబాడీలు ఎస్టీలు కారు అని చెప్పడం సరైనది కాద

లంబాడీ జేఏసీ ఖమ్మం, నిరసన ర్యాలీ.











**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం జడ్పీ సెంటర్ నందు టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ మాట్లాడుతూ.. .తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల మీద జరుగుతున్న అసత్య ప్రచారాలు అదేవిధంగా ప్రజా ప్రతినిధులే స్వయంగా సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసేయాలని నోటీసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించినందున దీనికి నిరసనగా జడ్పీ కార్యాలయం నుండి అంబేద్కర్ స్టాచ్యు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు వర్గాల మధ్య జరుగుతున్నటువంటి విభేదాన్ని చొరవ చూపి వెంటనే సమస్యను పరిష్కరించాలని రెండు వర్గాల మధ్య సమన్వయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము. లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే ఎస్ టి లుగా చలామణి అవుతున్నారు. మీరు ఎస్టీలు కాదని కించపరచడం సరైనది కాదని దీన్ని లంబాడీ జేఏసీ ముక్తా కంఠంతో ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్ నాయక్ సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్యా బిక్షపతి రాథోడ్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ లైవ్ రాష్ట్ర అధ్యక్షులు, రవి రాథోడ్ గిరిజన మోర్చా, మంగ్య నాయక్ టీఎస్ టిటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,రామ్మూర్తి నాయక్ అయిబ్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, తారా దేవి అయిబ్స్,సోమ్లా నాయక్ తెస్రా రాష్ట్ర కార్యదర్శి, వెంకట్రావు తెస్రా జిల్లా అధ్యక్షులు, హరి అడ్వకేట్, హీరాలాల్ గిరిజన మోర్చా, శోభన్ నాయక్ గిరిజన ఉపాధ్యాయ సంఘం, లక్ష్మణ్ నాయక్, భాస్కయ్య నాయక్,భీముడు నాయక్ సీనియర్ గిరిజన సంఘ నాయకుడు, బద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు .

# అమ్మతో అనుబంధం" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రొఫెసర్ లింబాద్రి మాతృ మూర్తి సంస్కరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మీ సంస్కరణ సభ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ లింబాద్రి రచించిన అమ్మతో అనుబంధం అనే పుస్తకాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలపైన తల్లిదండ్రుల ప్రేమ వేల కట్టలేమని, పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా పిల్లలకి నాణ్యమైన విద్య అందించినప్పుడే సమాజంలో వారు సేవ చేస్తారని అని అన్నారు. కొంతమంది పిల్లలకు డబ్బులు సంపాదిస్తారు కానీ విద్యాబుద్ధులు జ్ఞానాన్ని సంపాదించలేక పోతారని అన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు మంచి జ్ఞానాన్ని అందిస్తే వారు ఉన్నత శిఖరాలు ఎక్కి, ఇతరులకు కూడా సహాయాన్ని చేయడంలో ముందుంటారని అన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి చదువుకోకపోయినా నా పిల్లలు విద్యావంతులు కావాలని దురదృష్టి ఆలోచించి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి, రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ గా ప్రొఫెసర్ లింబాద్రిని చూడడంలో ఆమెకు ఎంతో సంతోషంగా ఉండేదని అన్నారు. వారి కుటుంబంలో ఉన్న అందరికీ ఉన్నత చదువులు చదివిపించి, రావుట్ల గ్రామానికి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తెచ్చిందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకి విద్య అందించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. సమాజంలో పిల్లలు చెడు అలవాట్లకు పాటుపడకుండా చూడాలన్నారు. గ్రామంలో చాలా మందిని పెద్దమనుషులను చూస్తామని వారి నుండి మనము ఎంతో నేర్చుకోవాలని అన్నారు, వారు అనుభవించిన అనుభవాలతో మనకు నేర్పి మన పిల్లలను కూడా అలాగే చేయాలని వారు చెప్తా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లింబాద్రి,డాక్టర్ సుదర్శన్, ఏ ఎం సీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజవర్గ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ప్రొఫెసర్ లింబాద్రి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని ఆయన స్వగృహంలో 2003 ఉద్యోగ, ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన నివాసంలో కలిసారు. 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా ,ఇటీవల హై కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనిపై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయమైన డిమాండ్ అని ఖచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003 పాత పోరాట సమితి నాయకులు అర్గుల సత్యం, సురేందర్, స్వప్న, విజయ్ కుమార్, రామకృష్ణ,గుత్ప ప్రసాద్,గంగాధర్,విట్టల్,మోహన్, మురళి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న చాకలి ఐలమ్మ వర్ధంతిని 26న జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయండి

బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ తొలి మహిళ నేత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఈ నెలలో జరుగుతున్నందున వాటి కార్యక్రమాలు విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు ఆదివారంనాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.... నాటి తెలంగాణ సాయుధ పోరాటంలోనూ స్వాతంత్ర పోరాటంలోనూ అసమాన త్యాగాలు చేసిన బీసీల త్యాగాలను ఈ తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని స్వాతంత్ర ఉద్యమంలోనూ ఆ తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటంలోనూ ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ బీసీలు చేసిన త్యాగాల వలన సిద్ధించాయన్న విషయాన్ని నేటి తరానికి అందించాలని ఆయన సూచించారు తెలంగాణ ప్రజలు అత్యంత చైతన్యవంతం కలిగిన వారన్న విషయం ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా తెలిసిపోయిందని, అదే చైతన్య స్ఫూర్తితో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ సాధించుకునే దిశగా ఉద్యమాలు కొనసాగించాలని అందుకు పని పోరాటాలు చేయాలని పోరాటాల ద్వారానే ప్రజలకు కావలసిన అన్ని చట్టాలను అన్ని హక్కులను సాధించుకున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బూర వెంకటేశ్వర్లు జడ శ్రీనివాస్ ఉన్నారు

# జియావుద్దీన్ మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర సంతాపం



**అక్షర విజేత ఖమ్మం:** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్ డీ.జియావుద్దీన్ హఠాన్మరణం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసీ పిల్లలకు మంచి విద్యాబోధనకు కృషి చేసిన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్ డీ.జావీద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితెలుపుతూ..భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో మరింత ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని పాపన్నపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు

తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా.



**అక్షర విజేత ఖమ్మం:-** నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# "మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు "

అసలే యూరియా కొరత,

ఆపై వర్షాలకు రంగు మారుతున్న పత్తి చేలు.



**అక్షర విజేత ముదిగొండ :-** మొత్తం తెలంగాణ రాష్ట్రంలోనే కాదు ముదిగొండ మండలంలో తీవ్ర యూరియా కొరతతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ప్రస్తుతం అడపా దడప పడుతున్న వానలకు పత్తి చేలు రంగు మారిపోతున్నవి. అందుకు యూరియా లేకపోవడం కూడా ప్రధాన కారణం అని రైతులు వాపోతున్నారు. సొంత భూమితో పాటు కౌలుచేసుకున్న 20 ఎకరాల రైతు కు ఒకటో రెండో యూరియా బస్తాలు సరఫరా చేస్తే పత్తి చేలు మిరప తో పాటు వరి పూర్తిగా దెబ్బతిని దిగుబడులు రావని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో మేడేపల్లి ముదిగొండ సొసైటీలో ఉన్న వి వీటి పరిధిలో అరకొరగా యూరియా అందించడం వలన రైతులు క్యూలో నిలబడటమే కాదు నిలబడ్డా గాని చివరికి ఫలితం దక్కడం లేదని వా బోతున్నారు పోలీస్ బందోబస్తు మధ్య యూరియా సరఫరా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం లోనే చూస్తున్నామని రైతులు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు సంబంధించిన వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా మంత్రులు కేంద్రంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి సరిపడా యూరియా తెప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. యూరియా అందని పక్షంలో రైతుల ఆవేశాలకు ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్ప దంటున్నారు!

# ఎఱ్ఱజెండా వారసత్వాన్ని ప్రజలకు అందించాలి..

### తెలంగాణ సాయుధ పోరాటంపై విస్తృత అవగాహన కల్పించాలి.

### హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి.

### సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణలో ఎఱ్ర జెండా ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలు పోరాటాల వారసత్వాన్ని ప్రజలకు అందించాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం పై ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వక్ర భాష్యం పలుకుతోందని, సాయుధ పోరాటానికి సంబంధం లేకపోయినా తమ ఆధ్వర్యంలోనే జరిగిందన్నట్లుగా ప్రజలకు భ్రమ కల్పిస్తోందని ఆయన విమర్శించారు. సిపిఎం వనపర్తి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ రాజు అధ్యక్షతన స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటానికి బిజెపికి ఎలాంటి సంబంధం లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంపై దుష్ప్రచారం చేస్తూ, ఆ పోరాటానికి వక్ర భాష్యం పలుకుతూ హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి బిజెపి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఆ రోజుల్లో దేశముదురులకు జాకెట్ దారులకు వ్యతిరేకంగా ఎఱ్రజెండా నాయకత్వాన ఎంతోమంది ఈ పోరాటంలో పాల్గొని విజయం సాధించారన్నారు. పైసా ఇవ్వకుండా అన్ని కులాల వృత్తిదారులతో ఊడిగం చేయించుకోవడాన్ని ఆనాటి కమ్యూనిస్టు నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. ఆ పోరాటాల్లో భాగంగానే చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య, మల్లు స్వరాజ్యం, నరసింహారెడ్డి తదితరులు ఎందరో ఈ పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా లక్షల ఎకరాల్లో భూమిని పంచి దొరలకు జాగిర్దారులకు జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపారన్నారు. వారి త్యాగ ఫలితాన్ని కమ్యూనిస్టులు వారసత్వంగా కొనసాగిస్తున్నారని, దీనిని జీర్ణించుకోలేని బిజెపి ఆ పోరాటం తమ ఆధ్వర్యంలోనే జరిగిందన్నట్లుగా ప్రజలకు తప్పుడు సంకేతాలను ఇస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆనాటి పోరాటయోధుల జయంతులు వర్ధంతిలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెడుతోందని తెలిపారు. కాబట్టి కమ్యూనిస్టు పార్టీలు నాయకులు ముఖ్యంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన తీరును ప్రజలకు తెలియజేసేలా సభలు సమావేశాలు పెట్టి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అవగాహన కల్పించడం ద్వారానే అసత్యాన్ని ఎదుర్కోగలమని ఈ సందర్భంగా సూచించారు. పదవ తేదీన ఐలమ్మ వర్ధంతిని 12వ తేదీన సీతారాం ఏచూరి వర్ధంతిని ఎఱ్రజెండాలు ఎగరవేసి సభలు సమావేశాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. సిపిఎం ఉన్న ప్రతి గ్రామంలో శాఖల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేసి గ్రామసభలు జరపాలన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 17 వరకు ముఖ్యమైన గ్రామాలన్నింటిలోనూ తప్పనిసరిగా సెమినార్లు గ్రామసభలు బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అవసరమైతే చివరి రోజు ప్రతి గ్రామంలోనూ మోటార్ సైకిల్స్ యాత్ర చేపట్టి విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రజలను కూడగట్టి సాయుధ పోరాటం విషయాలను భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బిజెపి విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. అలాగే దసరా సందర్భంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలను ప్రజాసంఘాలన్నిటి ఆధ్వర్యంలో జన సమీకరణ చేసి బతుకమ్మను ఆడించాలని ప్రజా చైతన్య గీతాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీల రిజర్వేషన్ను అమలు చేయాలని కోరుమన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సిపిఎం సంపూర్ణ మద్దతును ప్రకటించిందని గవర్నర్ ఆ బిల్లును ఆమోదించాలని కోరామన్నారు. రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైనంత యూరియాను అందించాలని కోరారు. కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నాలుగు లక్షల టన్నుల యూరియాను ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో సమస్య ఏర్పడిందని ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రానికి న్యాయపరంగా రావాల్సిన నిధులను రాబట్టడంలోనూ బిజెపి నాయకత్వం శ్రద్ధ వహించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రగతికి సహకరించాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట పోరాట వారోత్సవాల్లో భాగంగా హైదరాబాదులో 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే సభలకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బివి రాఘవులు హాజరవుతారని తెలిపారు. ఆయనతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్ని వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతారని తెలిపారు. 17న జనగామ ఖమ్మం జిల్లాలలో నిర్వహించే సభలకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ హాజరవుతారని తెలిపారు. అలాగే నల్గొండ సూర్యాపేట జిల్లాలలో నిర్వహించే సభలకు సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యురాలు బృందాకారత్ హాజరవుతారని ఈ సభలలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్, జిల్లా ముఖ్య నాయకులు మండ్ల రాజు, మేకల ఆంజనేయులు, బొబ్బిలి నిక్సన్, సాయిలీల, ఆది, ఆర్. ఎన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షున్ని ఘనంగా సన్మానించిన నాయకులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రామర్తి గోపి ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రామర్తి గోపి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో మహేష్ కుమార్ గౌడ్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ ముందుకెళుతుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా విజయవంతంగా ఏడాది కాలం పూర్తి చేసుకోవడం ప్రశంసనీయమన్నారు.

## సేవాసదనంలో విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలు...




**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండలో ఆదివారం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సేవాసదానంలో కార్యవర్గ సభ్యులు అసం పాండరయ్య రిటైర్డ్ హింది పండిట్ 65వ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, అసోసియేట్ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వయస్సులో కుటుంబ సభ్యులు ఉద్యోగరీత్యా దూరప్రాంతాలలో వుంది తల్లిదండ్రులు ఒంటరిగా వుంటున్నారు. వారిని ఆనందపరచ్చుటకొరకు, ఒంటరివారము అనే భావన రాకుండా మేమున్నాము అని మా పెన్షనర్స్ అందరము కలిసి పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలు నిర్వహించుకొని ఆనందం పొందుతున్నాము అన్నారు. కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య మాట్లాడుతూ మా సభ్యుల ఆనందం కొరకు క్యారం బోర్డు ఆటలు, ఆరోగ్యం కొరకు వైబ్రేషన్ మిషన్, క్యారం బోర్డు ఆటలు, ఎక్సరసైజు కొరకు సైకిల్స్ ఏర్పాటు చేసినాము మరియు విశ్రాంతి కొరకు మొదటి అంతస్తు దాతల సహకారంతో నిర్వహిస్తున్నాము అన్నారు. అనంతరం స్వీట్స్, తేనీరు విందు ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ప్రచార కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు ముసిని వీరయ్య, కాషమళ్ళ చెన్నయ్య, మోటమర్రి పురుషోత్తం, గుమ్మడవల్లి కోటయ్య, అలంపల్లి శ్రీనివాస్, లక్ష్మనాచారి, ప్రభాకర్ బొల్లెద్దు లక్ష్మయ్య, తాడూరు సత్యం తదితరులు పాలుగోని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## నాగవెల్లి ప్రభాకర్ సేవలు అభినందనీయం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి



**అక్షర విజేత సూర్యపేట ప్రతినిధి :** 42 వసంతాల సుదీర్ఘ ఉపాధ్యాయ ఉద్యోగ ప్రస్థానంతో నాగవెల్లి ప్రభాకర్ వేలాదిమంది విద్యార్థులలో జ్ఞాన జ్యోతులు వెలిగించడమే కాకుండా సమాజానికి ఆధ్యాత్మిక, ధార్మిక ధర్మ పరిరక్షణ సేవ లు అందించే దిశగా విశేష కృషి చేశారని ముఖ్య అతిథి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి అభినందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఫంక్షన్ హాల్ లో శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ సూర్యాపేట ప్రధానోపాధ్యాయులు నాగవెల్లి ప్రభాకర్ ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి సభాధ్యక్షులు గా అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన అతిథులు తపస్ రాష్ట్ర అధ్యక్షులు కే హనుమంతరావు, గార్లపాటి వెంకటయ్య, తెలకలపల్లి పెంటయ్య, రామడుగు రాంబాబు, పెద్దిరెడ్డి గణేష్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, ఎన్ సిహెచ్ వేణుగోపాలచార్యులు, మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్, విశ్రాంత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొల్లు మధుసూదన్ రావు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామ రమేష్, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్ , నాగవెల్లి బ్రహ్మయ్య తదితరులు మాట్లాడుతూ సన్మానితులు నాగవెల్లి ప్రభాకర్ విద్యార్థులకు సమగ్ర మనవికాసానికై అహర్నిశలు పాటుపడి వారి జీవితానికి బంగారు బాటను వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముందు సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజలను కార్యక్రమం నిర్వహించి ప్రభాకర్ గారిని ఘన సన్మానం భావించారు ముందుగా ప్రదర్శించిన చిన్నారుల స్వాగత నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది.

## తెలంగాణ మాల మహానాడు చొప్పదండి పట్టణ అధ్యక్షుడు గా సంబోజీ సునీల్



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణానికి చెందిన సంబోజి సునీల్ ను తెలంగాణ మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ మాల మహానాడు రాష్ట్రీయ అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు కాడ శంకర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంబోజి సునీల్ మాట్లాడుతూ మాల కులస్తుల ను రాజకీయ రంగంలో, సామాజిక రంగంలో అందరి సమన్వయంతో ముందుకు తీసుకెళ్తానని, మాల యువతి,యువకులను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాడ శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కుసుమల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు.

### కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమర్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. ఉత్సవం ఎలాంటిదైనా అన్ని వర్గాల ప్రజలు సోదరాభావంతో జరుపుకున్నారు, గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్న స్ఫూర్తి భవిష్యత్తులో కూడా చూపాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఉత్సవం ఏదైనా ప్రజలంతా సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి భద్రత రక్షణ ఎల్లప్పుడు కల్పించడం జరుగుతుందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి, జిల్లా పోలీస్ లకు సహకరించిన ప్రజలకు, ఉత్సవ కమిటీలకు, భక్తులకు, ముఖ్యంగా సమయ స్ఫూర్తి చూపిన యువతకు ఎస్పీ ఈ సందర్భంగా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులకు, బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి అందరికి అభినందనలు తెలిపారు.

## జనచైతన్య కాలనీ నూతన కమిటీ ఎన్నిక

### నూతన ప్రెసిడెంట్ గా అంబోజి అనిత జగదీశ్ యాదవ్.

### నూతన కమిటీని అభినందించిన కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ దంపతులు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జనచైతన్య కాలనీలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్, కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ విచ్చేసి నూతన పాలకవర్గానికి అభినందలు తెలపడం జరిగింది. జన చైతన్య కాలనీ నూతన కమిటీ నూతన ప్రెసిడెంట్ గా అంబోజి అనిత జగదీశ్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్స్ గా ఎఱ్రవోతు వెంకటేశ్వర్ రెడ్డి, ఇంద్రావత్ బుజ్జి, లక్ష్మణ్ నాయక్, జనరల్ సెక్రటరీగా గంగిరెడ్డి వీణ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీలు గుండా సునీత శ్రీశైలం, దేంది స్వాతి సిద్ధప్ప రెడ్డి, నారెడ్ల సుష్మా రాజశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా స%శీ%రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారిగా దొంతం లావణ్య చంద్రశేఖర్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీగా పల్లా లోహిత్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు జొన్నాడ జలంధర్ రెడ్డి లు ఎన్నికయ్యారు.

## సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరిశెట్టి శ్రీనివాస్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిసారిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే సంచార జాతుల విముక్త దినోత్సవానికి సంచార కులాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంచార జాతుల ప్రతినిధులతో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 52సంచార కులాలు ఎటువంటి సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలకు దూరంగా జీవిస్తున్నాయని అన్నారు. దశాబ్దాలుగా సంచార జాతి ప్రతినిధులు చేస్తున్న పోరాటాలకు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సంచార విముక్త జాతుల దినోత్సవాన్ని ఈనెల 10వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారని ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు హాజరుకానున్నారని కాబట్టి ఈ కార్యక్రమానికి సంచార కులాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లపు సమ్మయ్య, వడ్డెర కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్యారంగుల నగేష్, ఓడ్ కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, వడ్డెర కుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపాని నర్సింహులు, జిల్లా నాయకులు ముద్దంగుల గిరి, ర్యాపాల శ్రీనివాస్, దండుగుల గంగారం, ర్యాపాల వేణు కుమార్, బత్తుల శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మంత్రి తుమ్మల



**అక్షర విజేతఅశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట మండలంలో.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. సాయంత్రం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు కలిశారు. అశ్వారావుపేట సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులు మంత్రి తుమ్మలతో వ్యవసాయంలో అవలంబిస్తున్న విధి విధానాలు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడి సాధించే మెలకువలు తో పాటు పలు విషయాలపై మంత్రి తుమ్మలతో.విద్యార్థులు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డీన్ మరియు ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న లక్ష్మిని పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ర్యాక లక్ష్మి గత కొన్ని నెలల నుండి క్యాన్సర్ తో బాధపడుతుంది. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ర్యాక లక్ష్మిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి పరామర్శించారు. లక్ష్మికి క్యాన్సర్ వ్యాధి నయం కోసం ప్రభుత్వం నుండి ఎల్ఓసి ద్వారా డబ్బులు ఇప్పించడం జరిగిందని, ఇంకా ఆమె చికిత్సకు కావాల్సిన ఖర్చులను ఎల్ఓసి ద్వారా ఇప్పిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ ముప్పుగంగారెడ్డి, అధ్యక్షుడు రవి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎఱ్రన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అజ్మత్ ఖాన్‌కు సన్మానం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మగుట్టలోని మున్నూరుకాపు సంఘం ప్రాంగణంలో విద్యా రంగానికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అజ్మత్ ఖాన్‌ను ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా గుర్తించి సన్మానం చేశారు.సొసైటీ అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు, మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. అజ్మత్ ఖాన్ గత 21 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ అనేకమంది క్రీడాకారులను జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అజ్మత్ ఖాన్, జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ నరేష్, నవ భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్, కరస్పాండెంట్ శ్రీదేవి లకు తన కృతజ్ఞతలు తెలిపారు.

# బుర్రకాయల గూడెం సమీపంలో

### వాహనాల తనిఖీ




**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రం బుర్రకాయల గూడెం సమీపంలో గణపురం మండలం ఎస్సై రేఖ అశోక్, ఎస్సై అమూల్య పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేయడం జరిగింది. ఈ వాహనాల తనిఖీలో భాగంగా వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి,ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలను,హెల్మెట్ , వాహనాలకు సంబంధించిన లైసెన్స్ పత్రాలు విధిగా తమతో ఉంచుకోవాలని ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తనిఖీ సందర్భంగా వాహనదారులకు తెలియజేశారు.

# వృద్ధులు, వితంతువుల వికలాంగుల పెన్షన్లు పెంచాలి

### చలో కలెక్టరేట్ మహా ధర్నా

### మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వగైరా చేయుత పెన్షన్లను 2000 నుండి 4000కు పెంచాలని వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు పెంచాలని పూర్తి కండరాల క్షీణిత కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఉదయం 11.00 గంటలకి చేయుత పెన్షన్ దారులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల చే వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పిఆధ్వర్యంలో వందలాది మందిచే చలో కలెక్టర్ కార్యక్రమం విజయవంతం చేసుకోవడంలో భాగంగా స్థానిక వికారాబాద్ పట్టణంలో వివిధ వార్డులలో( రాజీవ్ నగర్ కాలనీ, గంగారం ఆలంపల్లి కాలనీలో ) ప్రచారం నిర్వహించామని మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకంటే ముందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడిచిన వృద్ధులు వితంతువులు వికలాంగుల పెంచాల్సిన పెన్షన్ పెంచకుండా ఎన్నో కార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్న రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల పైన ఉన్నటువంటి బాధ్యత అనేది ఏ మాత్రం లేదనే విషయం అర్థమవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. మందకృష్ణ మాది వేలాది మందితో మహాధర్నా కార్యక్రమాలకు పిలుపు ఇవ్వడం ఇచ్చారని అన్నారు. సోమవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగింపజేసి పెన్షన్లు సాధించుకుంటామని అప్పటికిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకుంటే ఈ నిరసన కార్యక్రమాలు ఉదృతం చేసి పెన్షన్లు పెంచే విధంగా మీ వైఖరి మారేవరకు పోరాటం ఆగదని భవిష్యత్తులో తీసుకునే ఉద్యమ కార్యచరణలో భాగంగా జరగనున్న పరిణామాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ తక్షణమే పెంచుతామన్న పెన్షన్లను పెంచి ఎన్నికలకు వెళ్లాల్సిందిగా గుర్తు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ చేత పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి మొక్కుగా మొదటి నెల జీతం చెల్లింపు



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణానికి చెందిన కళ్యాణపు జమున, రాములు దంపతుల కుమారుడు చంద్రశేఖర్-హిమాశ్రీ 2022 నోటిఫికేషన్ అగ్నిమాపక శాఖలో ఉద్యోగం సాధిస్తే తన మొదటి నెల జీతాన్ని మండలంలోని గుమ్లాపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విరాళంగా సమర్పిస్తానని మొక్కుకున్నారు. ఇటీవల ఉద్యోగం సాధించిన చంద్రశేఖర్ తన మొదటి నెల జీతం నలభై వేల రూపాయలను తన తల్లిదండ్రుల చేతుల మీదుగా ఆలయ అభివృద్ధికి, అర్చకుల సమీక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిగాల రాజేందర్, మాదరి రాజమౌళి, దుంపల హైలేందర్ బిసవేణి రాజశేఖర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రమాజీ మంత్రి హరీష్ రావును కలిసిన జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్!!



**అక్షర విజేత, శివంపేట :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి మాజీమంత్రి హరీష్ రావును హైదరాబాదులోని కోకాపేటలోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మరియు శివంపేట మండలంలోని బి పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు.

# వినాయకుని లడ్డు 3 లక్షల 55 వేలకు దక్కించుకున్న కండె రఘూ గుప్తా

### స్కైబ్ల్యూ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు.

### యువత భక్తి మార్గంలో నడవాలి... ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం స్కైబ్ల్యూ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం సందర్భంగా శనివారం రాత్రి ఏర్పాటుచేసిన గణనాధుని లడ్డు వేలంలో 3 లక్షల 55 వేల రూపాయలతో కండె రఘూ గుప్తా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, సీఐ మద్ది మహేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని అనుసరించకుండా భక్తి మార్గంలో ఆధ్యాత్మిక చింతనతో పదిమందికి సాయం చేసే సేవా దృక్పథాన్ని పెంపొందించుకొని దేశ ప్రగతికి తోడ్పడాలని ఎలాంటి చెడు వ్యసనాలకు తావు లేకుండా దేశ సాంస్కృతి, ఆచారాలను అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నియోజకవర్గం అధ్యక్షులు జెర్కొని రాజు, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్, టీయూడబ్ల్యూజే (హెచ్-143) జర్నలిస్ట్ నియోజకవర్గం అధ్యక్షులు సూరమోనీ సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి మహేందర్, సూరమోనీ బాబు, మహేష్ చారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల అంగత్ కుమార్, హిందూ వాహిని సంఘం నాయకులు బుగ్గవరపు రమేష్ గుప్తా, చింతల నర్సింహా సాగర్, స్కైబ్ల్యూ ఫ్రెండ్స్ అధ్యక్షులు కేదాస్ సంతోష్ తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వంటేరు ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్ డిసి వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ గత 3 రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకొని ఆదివారం రోజు జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి తదానంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి పగడా సానుభూతి తెలిపారు.

# చంద్రగ్రహణం కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆదివారం రాత్రి రాహు గ్రస్త చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శ్రీ స్వామివారి నివేదన అనంతరం అన్ని ఆర్జిత సేవలు రద్దుచేసి దేవాలయ ద్వారబంధనం చేశారు. గ్రహణానంతరము సోమవారం రోజున పుణ్యా వచనం,సంప్రోక్షణ, తిరుమంజనము మరియు ఆరాధన అనంతరం ఉదయం 7 గంటల నుండి యధావిధిగా భక్తులకు స్వామివారి సర్వదర్శనము మరియు ఆర్జిత సేవలు ప్రారంభిస్తామని ఆలయ అర్చకులు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులపై ప్రభావం

### సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారి రవికుమార్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో పత్తి పంట కొనుగోలుపై రానున్న రోజుల్లో ప్రభావం పడనుందని సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ ఆరోపించారు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కుశాన రాజన్న అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ మంచిర్యాల ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సంకె రవి దర్శనాల మల్లేష్ లతో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంటపై ఉన్న 11% టారిఫ్ ను సున్నాకు తేవడంతో దేశంలోని పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు అమెరికా లాంటి దేశాల నుండి వచ్చే పదివేల కోట్ల పత్తి దేశానికి చేరే ప్రమాదం ఉందని, దీనితో దేశంలోని రైతుల పంట ధర తగ్గుతుందన్నారు పెట్టుబడి దారి దేశాలకు సహకరించే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు అమెరికాకు సహకరించే విధానంలో భాగంగా దేశంలోని రైతులను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు కేంద్ర ప్రభుత్వ ఈ నిర్ణయంతో రైతులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో యూరియా కొరత సృష్టిస్తున్నారని అన్నారు రైతులకు యూరియా పంపిణీపై నిర్దిష్ట విధానం లేకపోవడమే కొరతకు కారణమన్నారు రైతులు యూరియాకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ బీజేపీ నేతలు మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పి.ఆర్.సి కోసం చేస్తున్న ఉద్యమానికి తాము మద్దతు పలకనున్నట్లు తెలిపారు కార్మిక రంగంలో కోటి 20 లక్షల మంది పనిచేస్తున్నారని వారికి కనీస వేతనం వెంటనే 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అనేక శాఖల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉండడం దారుణం అన్నారు నెల నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లా కార్యదర్శి కుశన రాజన్న మాట్లాడుతూ జిల్లాకు ప్రాణాధారమైన అడ ప్రాజెక్టు మరమ్మత్తులు లేకపోవడంతో 45000 ఎకరాలకు గాను 4000 ఎకరాలకు కూడా సాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు వెంటనే పూర్తిస్థాయి మరమ్మతులు చేసి రైతులకు నీరు అందించాలని కోరారు జిల్లాల కోరిసిన భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని, రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు నష్టపోయిన పంటను వెంటనే సర్వే చేయించి పరిహారం చెల్లించాలని లేదంటే రైతుల తరపున పోరాడాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్ రాజేందర్ ఆనంద్ టీకానంద్ పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) నూతన కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కొత్తపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుర్రపు మహేష్, ఉపాధ్యక్షులుగా బేగరీ సాయిలు, సాయికుమార్, ప్రేమ్ కుమార్ లను, కార్యవర్గ సభ్యులుగా రాజు, గణేష్ బాలయ్య, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీజీపీఏ రాష్ట్ర నాయకులు బొగడ మీది సాయిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ గురుకుల పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డూను దక్కించుకున్న దేవన బోయిన నరేందర్ ముదిరాజ్!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయకుని 11 రోజులపాటు వెదమంత్రాలతో పూజారిచే ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరిపించారు. అందులో భాగంగా వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూను వేలం పాటలో దేవన బోయిన నరేందర్ ముదిరాజ్ దక్కించుకున్నారు. వీరిని శివంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్ శాలువతో ఘనంగా సన్మానించి పవిత్రమైన వినాయకుని లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దేవన బోయిన శంకర్, దేవన బోయిన వెంకటేశం, రుస్తుంపేట సాయి, రాజిపేట శ్రీకాంత్, గొల్ల ఆంజనేయులు, రుస్తుంపేట రమేష్, రుస్తుంపేట భాస్కర్, మరియు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అజ్మత్ ఖాన్‌కు సన్మానం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మగుట్టలోని మున్నూరుకాపు సంఘం ప్రాంగణంలో విద్యా రంగానికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అజ్మత్ ఖాన్‌ను ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా గుర్తించి సన్మానం చేశారు.సొసైటీ అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు, మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. అజ్మత్ ఖాన్ గత 21 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ అనేకమంది క్రీడాకారులను జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అజ్మత్ ఖాన్, జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ నరేష్, నవ భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్, కరస్పాండెంట్ శ్రీదేవి లకు తన కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రగ్రహణం సందర్భంగా కోటగుళ్లు ఆలయానికి ద్వారా బంధనం




**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కోటగుళ్ళ ఆలయాన్ని ద్వారా బంధనం చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు సూచనలతో ఆదివారం కుంభరాశిలో పూర్వాభాద్ర నక్షత్రం రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేశారు. గ్రహణ సమయం రాత్రి 9:57 కు ప్రారంభమై మధ్యకాలం రాత్రి 11:32 మోక్షకాలం రాత్రి 1: 27 మొత్తం పుణ్యకాలం 3 10 కాగా తెల్లవారితే సోమవారం పూర్తి సంప్రోక్షణ అనంతరం తిరిగి ఆలయాన్ని తెరవడం జరుగుతుందని యధావిధిగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తెలిపారు.

# నేడు ఛలో కందుకూరు

### పెన్షన్ దారుల సన్నాహక మహాసభను విజయవంతం చేయాలి




**అక్షర విజేత మహేశ్వరం :** మందకృష్ణ మాదిగ, ఆదేశాల మేరకు 8వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు కేంద్రంలో పెన్షన్ పెంచాలి, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభ విజయవంతం కోసం మహేశ్వరం మండలం, గట్టుపల్లి , కల్వకోల్ గ్రామలలో గ్రామపంచాయతీ ఆవరణ ముందు పెన్షన్ దారుల చైతన్య సమావేశాన్ని నిర్వహించరు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, అధ్యక్షత వహించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ మాదిగ పాల్గొని ప్రసంగించరు, పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పెంచరు..? అడగాల్సిన వాళ్లు అడగరు.. ఇదెక్కడి అన్యాయం చేయూత పెన్షన్ 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి, 22 నెలలు కావోస్తున్న ఇచ్చిన మాటను అమలు చేయకుండా పెన్షన్ దారులైన పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నాడని ప్రకటన. పెన్షన్ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేర్చకపోతే లక్షలాది మంది చేయూత పెన్షన్ దారులతో ప్రభుత్వంపై ప్రత్యేక్ష యుద్ధాన్ని కొనసాగిస్తామని, వారినీ 21 నెలలుగా మోసం చేస్తున్న వారికి పెన్షన్ దారుల శక్తి ఏంటో ఉద్యమ రూపంగానే చూపిస్తామని హెచ్చరిక.ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు. ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మహేందర్ మాదిగ,

**గ్రామ పెన్షన్ దారుల పేర్లు:**

పెంజర్ల నరసింహా, శివరాజ గౌడ్, బక్కని సత్తయ్య, శాంశిరీ సునీల్, ఎర్ర యాదమ్మ, కొండని భూదేవి, పెంజర్ల సాయిలమ్మ, కటికె అండాలు భారీఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం

### కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార యంత్రాంగం, నిర్వాహకులకు ధన్యవాదాలు

### కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మహా గణపతుల నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిశాయని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఖైరతాబాద్, బాలాపూర్ గణేషులకు ప్రపంచస్థాయి విశిష్టత ఉండటం వల్ల... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా లోటుపాట్లు లేకుండా శోభాయాత్రకు పోలీసులు, అధికార యంత్రాంగం కృషి చేసిందని కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుల నిమజ్జనాలకు ప్రత్యేక నిఘా పెట్టి బందోబస్తు ఏర్పాట్లకు సీఎం రేవంత్ రెడ్డి, కృషి చేశారు. స్వయంగా ట్యాంక్ బండ్ వద్ద గంగమ్మ ఒడికి చేరుతున్న లంబోదరుల రద్దీని పర్యవేక్షించారని లక్ష్మారెడ్డి, గుర్తు చేశారు.శోభాయాత్ర, నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో చేసేందుకు సహకారించిన ప్రజలకు, పోలీసులు, ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది, పలు అధికార యంత్రాంగాలకు కిచ్చెన్న కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఏ పండుగనైనా... ఐకమత్యంగా జరుపుకుని శాంతికి కృషి చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మేడిపల్లి సత్యం



**అక్షర విజేత, చొప్పదండి:** చొప్పదండి మండలంలోని భూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారి క్షేమ సమాచారం తెలుసుకోవడంతో పాటు ఇటీవల వెదురుగట్ట గ్రామంలో పాము కాటుతో మృతి చెందిన చిన్నారి దీప్తిక కుటుంబ సభ్యులను, పట్టణానికి చెందిన మైనారిటీ నాయకులు మహమ్మద్ చాంద్ పాషా తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం చాకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంకిడి మాధవరెడ్డి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# నందివనపర్తిలో మైనర్ దళిత బాలికపై అత్యాచారం

100 కాల్ చేసిన బాలిక, పోలీసులు రాగానే పరారైన నిందితులు.

బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన యాచారం పోలీసులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఓ మైనర్ అమ్మాయి పై ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేసిన సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో చోటు చేసుకుంది. నంది వనపర్తి, తాటిపర్తి గ్రామాల మధ్య ఓ గెస్ట్ హౌస్ కి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టారు. బాలిక 100 కి డయల్ చేయగా పోలీసులు రాగానే నిందితులు పరారయ్యారు. ఈ మేరకు బాధితురాలి తల్లి పిర్యాదు మేరకు నిందితులు గడల క్రాంతి కుమార్, భాషమోని క్రాంతి కుమార్ లపై ఎస్సీ, ఎస్టీ, అత్యాచార కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా

ఉత్తమ వ్యాపారవేత బెస్ట్ అవార్డు అందుకున్న

ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ సీఈఓ సరళ రెడ్డి




**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు, సామాజిక సేవకురాలు బుయ్యని సరళా రెడ్డి భళా అని పలువురు కీర్తిస్తున్నారు. తాండూరులోని ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ ఎండీగా తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ వ్యాపార వేత్తగా అవార్డును అందుకుకోవడం విశేషం. శుక్రవారం రాత్రి హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రైవేటు మీడియా సంస్థ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2025 కార్యక్రమం నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డా.జాటోత్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ లు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలలోని వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నవారికి ఉత్తమ అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రా ల్లో సుస్థిరమైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందిన ఆర్బీఓఎల్ ప్యాక్టరీ ఎండీ బుయ్యని సరళా రెడ్డికి బెస్ట్ క్సలెన్స్ అవార్డ్ దక్కింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బుయ్యని సరళా రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. వికారాబాద్ జిల్లాలో మామూలు స్థాయి నుంచి తెలుగు రాష్ట్రాల స్థాయిలో సుస్థిర వ్యాపారంతో ఉత్తమ అవార్డులు అందుకునే స్థాయికి ఎదిగిన బుయ్యని సరళా రెడ్డి భళా అని పలువురు ప్రశంసిస్తున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సరళా రెడ్డి శుభాకాంక్షలు, అభినందనలు వెల్లువలా తెలిపారు.

# వినాయక చల్లగా చూడవయ్యా వెళ్లి..

## మళ్ళీ రావయ్య ఘనంగా గణనాథుడు శోభయాత్ర



**అక్షర విజేత,కుత్బుల్లాపూర్:-** కుతుబ్లాపూర్ నియోజకవర్గంలోని 129 వ డివిజన్ సంజీవ్ గాంధీనగర్ లో సుభాష్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా పూజలు అందుకొని ఈరోజు గణనాథుడికి వీడుకోలు పలుకుతూ గణపతి బప్పా మోరియా మళ్లీ త్వరగా రావయ్య అంటూ భక్తులు వినాయకుడు నామ స్మరాలతో శుభ్రత నిర్వహించారు నిర్వహించారు. అలాగనే కార్యక్రమంలో లడ్డు పాటలో ఎంఎస్ఆర్ ఆంజనేయులు రెండు లక్షల యాభై (250000) వేలుకు లడ్డు కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెష్పాల్, మధుమోహన్, ఎరుకల శ్రీను, సాయి శాండీ, విష్ణు కుమార్, యాదగిరి, సాయికిరణ్ పాల్గొన్నారు

# కలకలం సృష్టిస్తున్న గుప్త నిధులు...!

పాత బడ్డ పురాతన భవనంలో తవ్వకాలు

ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**అక్షర విజేత, తాండూరు :** కలకలం సృష్టిస్తున్న గుప్త నిధుల సంఘటన బషీరాబాద్ మండల కేంద్రంలో వెలుగులోకి రాగా స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు ప్రాథమికంగా తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఓ కాలనీలో పాడుబడిన ఇల్లు ఉంది. ఆదివారం ఉదయం ఆ ఇంట్లో నుంచి తవ్వకాలు చేస్తున్న శబ్దాలు వచ్చాయి. అనుమానం కలిగిన స్థానిక కాలనీ ప్రజలు బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే పాడుబడిన ఇంట్లో ఆ వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు ప్రచారం జరిగింది. ఇందుకు సాక్షంగా ఇంట్లో పూజలు చేసిన ఆగరబత్తిలు, తవ్వకాలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. ఈ సంఘటన మండల కేంద్రంలో కలకలం రేపింది. మరోవైపు పోలీసులు ప్రశాంత్, మహేష్, పట్లోళ్ల శ్రీనివసా, మొయిజ్, శివల అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మరోకరి ఆచూకీ తెలియాల్సి ఉందని, సమగ్ర విచారణ తరువాత వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# బావ దాడి చేశాడని మరదలు ఫిర్యాదు




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన కట్కూరి లక్ష్మి ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తన ఇంటి ముందు కట్కూరి దేవమ్మతో మహిళా సంఘం గురించి మాట్లాడుతుండగా లక్ష్మి బావ ఆయన కట్కూరి రవీందర్ కావాలని మధ్యలో కల్పించుకొని తలపై,చేతిపై కర్రతో కొట్టగా రక్త గాయాలైనాయని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

# రక్తదానం మహాదానం... రక్తదానం విలువ వెలకట్టలేనిది
















తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ సేవల పై ప్రశంసలు

బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**అక్షర విజేత, తాండూరు :** రక్తదానం చేసి ఒకరి ప్రాణాలను కాపాడడం వెలకట్టలేనిదని , రక్తదాన మహా దానమని తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం తాండూర్ కి చెందిన 10వ తరగతి 98 - 99 బ్యాచ్ బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమాన్ని పట్టణంలోని జేబీ హాస్పిటల్ లో డాక్టర్, సృజన, డాక్టర్, కళ్యాణ్ మోహన్ రావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ రక్త దానంలో సుమారు 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తాన్ని అందజేశారు. అదేవిధంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ డిఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ.. యువకులు రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. రక్తదాన మహాదానమని దానిని వెల కట్టలేమని అన్నారు. అలాగే మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ.. చిన్ననాటి మిత్రులు ఏకమై నేడు బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువకులు సమాజంలో ఇలాంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు. అలాగే బాచ్పన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కూడా వారి జూనియర్స్ కు కూడా ఇలాంటి కార్యక్రమాలను చేసే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాలా, మాజీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగదలి రవి, టిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు యూసుఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేయాలని యువకులకు దిక్సూచిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మోహన్ కృష్ణ గౌడ్, నయూం, గౌరవ అధ్యక్షులు రంజిత్ కుమార్, అధ్యక్షులు ఎం.ఏ మతీన్, ఉపాధ్యక్షులు గాయత్రి, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సంయుక్త కార్యదర్శి విజయానంద్, కోశాధికారి తయాబ్ ఈర్షాద్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ జుబైర్ ఉద్దీన్, అభిషేక్, పద్మావతి, సభ్యులు కిషన్ గోపాల్ రాఠి, సన్ని అగ్రవాల్, సంతోష్ కుమార్, అరుణ్ కుమార్. అభిలాష్ రెడ్డి, భరత్ రెడ్డి, ఎర్రం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ కాలేజీ లో టీచర్స్ డే







అధ్యాపకులకు సన్మానించిన

కరస్పాండెంట్ ఉత్తమ్ చంద్

**అక్షర విజేత, తాండూరు :** సమాజంలో ప్రతి విద్యార్థి దశ నుండి విజయానికి ఉపాధ్యాయుడు సైలెంట్ హీరో అని అన్నారు.తాండూరు పట్టణం లోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కరస్పాండెంట్ ఉత్తమ్ చంద్ ఆధ్వర్యంలో అధ్యాపకులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. విద్యార్థులను, యువతను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఉందని అన్నారు. యువతను, వి ద్యార్థులను ఎలా కావాలిస్తే అలా మలిచే శక్తి ఉపాధ్యాయులు, అధ్యాపకులపై ఉంటుందని అన్నారు. అందుకే వారిలో ఉత్తమ భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ పి.చంద్రకళ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలలో కొమురం భీం జిల్లా కు బంగారు బహుమతి సాధించిన.... శ్రీయాన్

కేసరి ఆంజనేయులు గౌడ్ కొమరం భీం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన పోటీలలో కొమరం భీం జిల్లా నుండి రెండు బహుమతులు పొందడం జరిగింది సబ్ జూనియర్ కేటగిరి బాలుర విభాగంలో సుపైన్ పోజు విభాగంలో ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ కి చెందిన సిహెచ్ శ్రీయన్ 6వ తరగతి గోల్డ్ మెడల్ సాధించి నాడు మరియు లెగ్ బ్యాలెన్స్ విభాగంలో జెడ్ పి పి హైస్కూల్ కౌటాల 10వ తరగతి చదువుతున్న అఖిల్ సింగ్ నకు సిల్వర్ మెడల్ సాధించారు. ప్రథమ స్థానం పొందిన వారు ఈ నెల 28 న విజయవాడలో జరగబోవు జాతియ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం దక్కిందని బంగారు పతకం సాధించిన శ్రీయాన్ కు మెడల్ అభినందించిన తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంరెడ్డి కొమరం భీం యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్ కోచ్ ఏడుకొండలు క్రీడాకారులను అభినందించారు

# ఘనంగా హరితవనం గణేష్ ఉత్సవాలు



**అక్షర విజేత, దుండిగల్ :-** నిజాంపేట్ బాచుపల్లి హరితవనం కాలనీలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సుమారు 3,000 మందికి అన్నప్రసాదం అందించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో ఉత్సాహభరితమైన వేలం జరిగింది.51 కేజీల లడ్డూను కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు గారి దంపతులు ?3,60,000/- (మూడు లక్షల అరవై వేల రూపాయలు)కు కైవసం చేసుకున్నారు.మహిళా స్పెషల్ లడ్డూను అనురాధ కృష్ణమోహన్ గారు లి?1,90,000/-కు దక్కించుకున్నారు.యూత్ స్పెషల్ లడ్డూను కుమారి రుచిత కొండమ నాయుడు లి?1,35,000/-లిలికు కైవసం చేసుకున్నారు.ఈ లడ్డు వేలంపాట భక్తులలో విశేష ఆసక్తి రేపగా, గణేష్ ఉత్సవాలు మరింత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో హరితవనం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత కుండూరు జనారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం లేమూరు గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మంత్రి,మొదటి తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కుందూరు జనారెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,భక్తులు కూడా ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోజూ ఉదయాన్నే పరగడుపునే ఒక కప్పు బీరకాయ జ్యూస్‌ను తాగండి.. జరిగే అద్భుతాలు చూడండి..!



రోజూ మనం వివిధ రకాల కూరలను చేసుకుని అన్నం లేదా చపాతీలతో కలిపి తింటాం. వివిధ రకాల కూరగాయలు, ఆకుకుకూరలు, పప్పు దినుసులతో సాధారణంగా చాలా మంది కూరలను చేస్తుంటారు. అలా మనకు అందుబాటులో కూరగాయల్లో బీరకాయ కూడా ఒకటి. దీంతో పప్పు లేదా పచ్చడి చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. బీరకాయలను కొందరు తినరు. కానీ ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీరకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బీరకాయలను రోజూ తినలేరు. కనుక వీటిని జ్యూస్‌లా చేసి రోజూ ఉదయం పరగడుపునే ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. బీరకాయలను ఆసియా దేశాల వాసులు ఎక్కువగా తింటారు. ఇది అనేక పోషకాలను, ఔషధ విలువలను కలిగి ఉంటుంది.

బరువు తగ్గేందుకు..

బీరకాయల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. నీరు అధిక శాతం ఉంటుంది. ఫైబర్ కూడా సమృద్ధిగానే లభిస్తుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారికి ఇవి మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. బీరకాయలతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు నియంత్రణలో ఉండేలా చూసుకోవచ్చు. బీరకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటి జ్యూస్‌ను తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది.

**షుగర్ లెవల్స్‌కు..**

బీరకాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటి జ్యూస్‌ను తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. పైగా వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఇది షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూస్తుంది. దీని వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారు రోజూ బీరకాయల జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. బీరకాయలు లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

### రెండు రోజుల లాభాలకు బ్రేక్

# రియాల్టీ, హెల్త్‌కేర్ స్టాక్స్‌కు భారీ నష్టం



దేశీయ ఈక్విటీ మార్కెట్లలో రెండు రోజుల లాభాలకు శుక్రవారం బ్రేక్ పడింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ రోజంతా ఒడిదొడుకులను ఎదుర్కొంటూ చివరకు నష్టాలతో ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి నేపథ్యంలో రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్ కేర్ స్టాక్స్ పతనం అయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా నిధులు ఉపసంహరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 329.92 పాయింట్లు (0.43శాతం) నష్టంతో 76,190.46 పాయింట్ల వద్ద ముగిసింది.ఇంట్రాడే ట్రేడింగ్‌లో 428.63 పాయింట్ల పతనంతో 76,091.75 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 113.15 పాయింట్ల పతనంతో 23,092.20 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టర్బో, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ తదితర స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. మరోవైపు, హిందూస్థాన్ యూనీ లివర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభాలతో ముగిస్తే, టోక్యో మార్కెట్ నష్టాలతో స్థిర పడింది. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.5,462.52 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.27శాతం పుంజుకుని 78.50 డాలర్లు పలికింది.

# రూపాయి తీరు అధ్వాన్నం.. ఆగ్నేయాసియా దేశాల్లో తీవ్రంగా నష్టపోతున్నది భారత కరెన్సీనే

### ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువే అత్యంత దారుణంగా పడిపోతున్నదని, దక్షిణ/ఆగ్నేయాసియా దేశాల్లో భారత కరెన్సీ తప్ప.. మరే దేశ కరెన్సీ కూడా ఇంత అధ్వాన్న రీతిలో ప్రదర్శన ఇవ్వడం లేదని ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పేర్కొన్నది. గత రెండేండ్లలో దాదాపు 5 శాతం, ఐదేండ్ల (జనవరి 2020 నుంచి)లో ఏకంగా 20 శాతానికిపైగా నష్టపోయిందని గురువారం తెలియజేసింది. ఇకపోతే రేటింగ్ ఉన్న 23 భారతీయ సంస్థల్లో 6 మాత్రమే బలపడుతున్న డాలర్‌తో ప్రభావితమవుతున్నాయని చెప్పింది.

**ఆర్బీఐ జోక్యంతో ఇబ్బందే: రాజన్**

రూపాయి విలువ క్షీణతకు కారణం డాలర్ విలువ పెరుగుతూపోతుండటమేనని, ఇలాంటప్పుడు ఆర్బీఐ జోక్యం.. భారతీయ ఎగుమతుల్ని నష్టపర్చగలదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. దావోస్‌లో మాట్లాడుతూ.. గృహస్తుల వినియోగ సామర్థ్యం పెరిగేలా, ఉద్యోగావకాశాలు ఏర్పడేలా భారత ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ఇదిలాఉంటే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం మరో 9 పైసలు పడిపోయింది. 86.44 వద్ద స్థిరపడింది.

# మారుతి కార్ల ధరలకు రెక్కలు

### రూ.32,500 వరకు పెంచిన ఆటోమొబైల్ దిగ్గజం



కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ..నూతన వాహన కొనుగోలుదారులకు షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అన్ని రకాల వాహన ధరలను రూ.32,500 వరకు పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వాహన ధరలను పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థ రూ.3.99 లక్షల ప్రారంభ ధర కలిగిన ఆల్టో కే-10తోపాటు రూ.28.92 లక్షల గరిష్ఠ ధర కలిగిన ఇన్విక్టో మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

**సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో వాహన ధరల పెంపు ఇలా..**

కాంప్యాక్ట్ కార్ సెలేరియో రూ.32,500 వరకు పెరగనున్నది.

ప్రీమియం మాడల్ ఇన్విక్టో రూ.30 వేల వరకు అధికంకానున్నది.

మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాగన్-ఆర్ మాడల్ రూ.15 వేల వరకు ప్రియంకానున్నది.

స్విఫ్ట్ మాత్రం రూ.5 వేల వరకు పెరగనున్నది.

ఎస్‌యూవీ మాడళ్లు బ్రెజ్జా రూ.20 వేలు, గ్రాండ్ విటారా రూ.25 వేలు ప్రియంకానున్నాయి.

ఎంట్రీ లెవల్ స్మాల్ కారు ఆల్టో కే10 రూ.19,500, ఎస్-ప్రెస్ రూ.5 వేలు పెరగనున్నది.

ప్రీమియం కాంప్యాక్ట్ మాడల్ బాలెనో రూ.9 వేల వరకు అధికమవనుండగా, కాంప్యాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ రూ.5,500, కాంప్యాక్ట్ సెడాన్ డిజైర్ రూ.10 వేల వరకు ప్రియంకానున్నాయి.

# రెడ్డీస్ లాభం 1,413 కోట్లు



రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.1,413 కోట్ల నికర కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.1,379 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం రెండు శాతం వృద్ధిని కనబరిచింది. అన్ని మార్కెట్లు ఆశించిన స్థాయిలో వృద్ధిని కనబరచడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.7,215 కోట్లుగా ఉన్న ఆదాయం ఈసారి రూ.8,359 కోట్లకు ఎగబాకింది. ఈ సందర్భంగా కంపెనీ కో-చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ మాట్లాడుతూ..నూతనంగా కొనుగోలు చేసిన ఎన్ఆర్‌టీ బిజినెస్ రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నదనని, నూతన ఔషధాలు విడుదల చేయడం, నిర్వహణ పనితీరు మెరుగుపడటం కూడా కలిసొచ్చిందన్నారు. గత త్రైమాసికంలో అమెరికా నుంచి రూ.3,383 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించింది. అలాగే భారత్‌లో విక్రయాలు రూ.1,180 కోట్ల నుంచి రూ.1,346 కోట్లకు పెరగగా, వృద్ధిపరంగా చూస్తే 14 శాతం అధికమైందన్నారు. యూరప్ నుంచి రూ.1,210 కోట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రూ.1,436 కోట్ల ఆదాయం సమకూరింది. మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు స్వల్పంగా తగ్గి రూ.1,289.35 వద్ద ముగిసింది.

# పన్ను తగ్గితేనే.. కొనేది





### మార్కెట్‌లో డిమాండ్, వినిమయ శక్తి పెరగాలంటే బడ్జెట్‌లో ఐటీకి కోతలు పెట్టాలి: బార్క్‌లేస్

రాబోయే వార్షిక బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ)ను ప్రభావవంతంగా తగ్గించాలని, అప్పుడే మార్కెట్‌లో వినిమయం, డిమాండ్ పెరుగుతాయని గురువారం బార్క్‌లేస్ ఇండియా ప్రధాన ఆర్థికవేత్త ఆస్థా గుద్వానీ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలోనే వృద్ధికి ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుద్వానీ పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ అండ్ సైప్లె పెరిగితే.. ప్రైవేట్ రంగంలోకి పెట్టుబడులూ పెద్ద ఎత్తున తరలివస్తాయని గుర్తుచేశారు.

**ఎక్సైజ్ సుంకం తగ్గాలి**

ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా.. వ్యక్తిగత ఆదాయానికి ఊతమిచ్చినట్టేనని, కొనుగోలు శక్తిని పెంచినట్టే అవుతుందని ఈ సందర్భంగా బార్క్‌లేస్ అభిప్రాయపడింది. ద్రవ్యోల్బణం కట్టడికీ దోహదపడుతుందన్నారు. కాగా, కొత్త పన్ను విధానాన్ని మరింత మంది పన్ను చెల్లింపుదారులు ఎంచుకునేలా ఈసారి బడ్జెట్‌లో ఆకర్షణీయ మార్పులు చేసే అవకాశాలున్నాయని బార్క్‌లేస్ అంచనా వేస్తున్నది. ఇక గత ఏడాది తెచ్చిన చివరి బడ్జెట్‌లో ఉద్యోగ ట్యాక్స్‌పేయర్స్‌కు స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000లకు పెంచిన విషయం తెలిసిందే. అలాగే పెన్షనర్ల కోసం కుటుంబ పెన్షన్‌పై కొత్త పన్ను విధానం కింద మినహాయింపును రూ.25,000లకు పెంచారు.

**వృద్ధికి ఊతమివ్వాలి: పరిశ్రమ**

వచ్చే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితుల్ని పెంచాలని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహించే నిర్ణయాలు తీసుకోవాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. సులభతర వ్యాపార నిర్వహణకు అనువైన ప్రోత్సాహకాలుండాలని, అప్పుడే దేశ జీడీపీకి బలం చేకూరగలదని ఆయా రంగాలు విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి పచ్చజెండా ఊపవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇది 74 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఇక 2014 నుంచి యథాతథంగానే ఉంటున్న గృహ రుణ వడ్డీ చెల్లింపులపై పన్ను మినహాయింపు పరిమితిని రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలన్న డిమాండ్లు నిర్మాణ రంగం నుంచి వస్తున్నాయి. పెరిగిన భూమి ధరలు, నిర్మాణ వ్యయం దృష్ట్యా ఇది తప్పనిసరి అన్న వాదనలు వారి నుంచి వస్తున్నాయి.

**నిర్మాణాత్మక సంస్కరణలు రావాలి: దువ్వూరి**

ఈసారి బడ్జెట్‌లో రాజకీయంగా కష్టతరమైన నిర్మాణాత్మక సంస్కరణల్ని సైతం అమలుపర్చే దిశగా మోదీ సర్కారు వెళ్లాల్సిన అవసరం ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. అప్పుడే దిగాలుపడిన దేశ ఆర్థిక వృద్ధిరేటును తిరిగి ఉత్సాహపర్చవచ్చని, ఉద్యోగావకాశాల్నీ పెంచవచ్చన్నారు. 'కేంద్రంలో మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కారుకు ఇది తొలి పూర్తిస్థాయి బడ్జెట్. తమ అపారమైన రాజకీయ చతురతను ఉపయోగించి నిర్మాణాత్మక సంస్కరణలు తెచ్చేందుకు కృషి చేయాలి' అన్నారు. వ్యక్తుల చేతికి మరింత నగదు అందితే వినిమయం పెరుగుతుందని.. ఇది ఉత్పత్తి, ఉద్యోగ కల్పన, వృద్ధిరేటుకు దోహదం చేయగలదన్నారు. కాబట్టి ఆ దిశగా నిర్ణయాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

# జీవిత కాల గరిష్టానికి బంగారం

# ధర 11 నెలల్లోనే 32 శాతం పుత్తడి ధర పెరుగుదల



అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు ధగధగమని మెరుస్తున్నాయి. గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ. 17 వృద్ధితో రూ.82,900లకు చేరుకుని తాజాగా మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం బంగారం ధర రూ. 82,730 వద్ద ముగిసింది. గతేడాది ఫిబ్రవరి 23న రూ.62,720 పలికిన పది గ్రాముల బంగారం ధర గురువారం (2025 జనవరి 23) రూ.82,900 పలికింది. అంటే 11 నెలల్లోనే బంగారం బంగారం తులం ధర రూ. 20,180 (32.17 శాతం) పెరిగింది. వరుసగా ఏడో సెషన్‌లోనూ 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.170 పెరిగి రూ.82,500లతో తాజా జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం ఇదే బంగారం తులం ధర రూ.82,330 స్థిర పడింది. గత ఏడు సెషన్లలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.2,320 చొప్పున వృద్ధి చెందింది. ఇదిలా ఉంటే గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.93,500 పలికింది. బుధవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ గిరాకీ గల బంగారానికి దేశీయ బులియన్ మార్కెట్లో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ పుంజుకోవడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.19 (0.02 శాతం) పెరిగి రూ.79,583లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.422 (0.46 శాతం) తగ్గి రూ.91,522 లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,944 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 13.20 డాలర్లు (0.48 శాతం) తగ్గి 2,757.70 డాలర్లకు చేరుకుంది. యూఎస్ డాలర్, యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరల్లో రికవరీతో బంగారం ధరలు ఫ్లాట్ నుంచి నెగెటివ్‌గా మారాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. బుధవారం యూఎస్ డాలర్ ఇండెక్స్, ట్రెజరీ బాండ్లు పాజిటివ్‌గా ముగిశాయి. దీనివల్ల గురువారం బంగారం ధర పెరిగిందని సౌమిల్ గాంధీ తెలిపారు. వచ్చే ఒకటి, రెండు రోజుల్లో బంగారం రికార్డు గరిష్టాలకు చేరుతుందని అగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనిషా చైనానీ చెప్పారు. వివిధ దేశాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కూడా బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పుంజుకోవడానికి కారణమయ్యాయి. సిల్వర్ కామెక్స్‌లో ఔన్స్ వెండి ధర 1.03 శాతం పతనంతో 31.10 డాలర్లు పలికింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారని రెనిషా చైనానీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించే విధానాలతో ద్రవ్యోల్బణం పెరిగిపోయే అవకాశం ఉందని, యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించకపోవచ్చునని చెప్పారు. ప్రపంచంలోనే కెనడాలోనే ఎక్కువగా వెండి తయారవుతుంది. మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వెండిపై ట్రంప్ సుంకాలు విధిస్తారా..? లేదా..? అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.

# తక్కువ పెట్టుబడితో.. రోజుకు రూ.10 వేలు లాభం



ప్రభుత్వ ఉద్యోగాలా లేవు. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి ఎక్కడ చూసినా.. విపరీతమైన పోటీ ఉంది.. ఉంటోంది. దీంతో సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించుకొందామా? అంటే.. వాటిని ప్రారంభిస్తే.. నష్టాలు వస్తాయేమో అనే మీమాంసం... పలువురిని టెన్షన్ పెడుతోంది. అలాంటి వేళ.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే వ్యాపారాలు కొన్ని ఉన్నాయి. అంతేకాదు.. ఓ వేళ మీరు వ్యాపారం ప్రారంభిస్తే.. ప్రభుత్వం సైతం మీకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తుంది. అదే గొర్రెల పెంపకం వ్యాపారం. ప్రస్తుత వేళ.. ఈ వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉంది. అంతేకాదు.. అతి పెద్ద వ్యాపారంగా కూడా ఎదిగింది. దీనిలో ఓ ప్రత్యేకత సంతరించుకొంది. ఇందులో నష్టం చాలా తక్కువగా ఉంటుంది. గొర్రెల మాంసం, పాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అందువల్ల ఈ వ్యాపారంలోని లాభాలు అధికంగా ఉంటాయి. నష్టాలు చాలా స్వల్పంగా ఉంటాయని ఈ వ్యాపారం చేసిన వారు చెబుతారు. గొర్రెల మాంసంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే గొర్రె పాలలో అధిక ఔషధ గుణాలు ఉంటాయి.ఇక గొర్రెల కాళ్ల నుంచి ఎన్నో రకాల ఉత్పత్తులు తయారవుతాయి. దీంతో గొర్రెల వ్యాపారంతో భారీగా నగదు సంపాదించవచ్చు. కానీ ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలంటే.. సరైన అవగాహన ఉండాలి. లేకుంటే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువ. గొర్రెల పెంపకంలో కొన్ని మెళకువలు: వీటి పెంపకంలో కొన్ని మెళకువలు పాటించాల్సి ఉంటుంది. వాటిని జాగ్రత్తగా పాటిస్తే.. మంచి ఆదాయం సమకూరుకోవచ్చు. ఓ వేళ గొర్రెలను పెంచుతోంటే.. వాటిని తరచు శుభ్రం చేయాలి. వాటికి ఫెనైల్ లేదా డిజిన్ఫెక్టెంట్ స్ప్రే చేయడం ద్వారా గొర్రెలను సంక్రమణాల నుంచి రక్షించవచ్చు. శుభ్రతే.. గొర్రెలకు వ్యాధుల నుంచి కాపాడుతోంది. ఇక గొర్రెలను చలికాలంలో చాలా ప్రత్యేకంగా చూసుకోవాల్సి ఉంది. చల్లని వాతావరణంలో గొర్రెలను వేడిగా ఉంచేందుకు... నేలపై పసుపు చల్లి.. నీటి నుంచి వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గోడలకు రంగ వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హానికరమన సూక్ష్మజీవాలను తొలగించవచ్చు. దీని ద్వారా గొర్రెలకు వేగంగా వ్యాధులు సంక్రమించవు. ఇక గొర్రెల వయస్సు, బరువు ప్రకారం.. పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. చలికాలంలో వాటికి రోగనిరోధక శక్తిని పెంచేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మటన్‌కు భారీగా డిమాండ్ ఉంది. అటువంటి పరిస్థితుల్లో.. ఈ వ్యాపారాన్ని చేపట్టేందుకు అత్యధికులు ఆసక్తి కనబరుస్తున్నారు. గొర్రెల పెంపకంలో మంచి సంరక్షణ, సరైన పోషకాహారం ఇవ్వడం ద్వారా ఇది రైతుల కోసం ఒక స్థిర ఆదాయ వనరుగా మారుతోంది. నిపుణుల సూచనలను పాటించడం ద్వారా గొర్రెల పెంపకం మరింత లాభసాటిగా మారుతోంది. ఈ వ్యాపారం వల్ల స్వల్ప వ్యవధిలో.. అధిక మొత్తంలో నగదు సంపాదించే అవకాశం ఉంది. అదీకాక ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలను కొంటే.. బ్యాంకులకు కానీ.. పశు సంవర్ధక శాఖ అధికారులను కానీ సంప్రదిస్తే.. అందుకు సంబంధించిన వివరాలను వారు వివరిస్తారు.

### జియో నూతన

# ప్రీపెయిడ్ ప్లాన్లు

టెలికం దిగ్గజం రిలయన్స్ జియో ప్రీపెయిడ్ యూజర్లకోసం కొత్తగా వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ సూచనల మేరకు డాటా అవసరంలేని కస్టమర్లకోసం తప్పనిసరిగా వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో కూడిన ప్లాన్లను ప్రవేశపెట్టాలనే సూచనలకు అనుగుణంగా జియో ఈ నూతన ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 84 రోజుల కాలపరిమితితో రూ.458 ప్లాన్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, వెయ్యి ఎస్ఎంఎస్‌లు, రూ. 1,958 ప్లాన్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్‌తోపాటు 3,600 ఎస్ఎంఎస్‌లు 365 రోజుల ప్యాక్‌ను అందిస్తున్నది.



## ఇలా చేస్తే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు!



నడక.. ఆరోగ్యానికి దివ్యౌషధం! అత్యంత ప్రభావశీలమైన వ్యాయామం! అయితే, మామూలుగా నడిచేకన్నా.. వెనక్కి నడవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు నిపుణులు. సాధారణంగా వాకింగ్ చేసేటప్పుడు.. శక్తి అనేది చీలమండ నుంచి పుడుతుంది. అదే.. వెనక్కి నడిచే సమయంలో తుంటి, మోకాళ్ల నుంచి శక్తి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పు శరీరంలో అనేక ప్రయోజనాలను అందిస్తుందని అంటున్నారు. వెనక్కి నడవడం వల్ల నడకలో సమతుల్యత, వేగం మెరుగుపడుతుంది. రివర్స్ వాకింగ్.. కార్డియోరెస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందట. అంటే, వ్యాయామం చేసేటప్పుడు గుండె, ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా గ్రహించడానికి తోడ్పాటు అందిస్తుంది. రివర్స్‌లో నడవడం వల్ల మోకీలు, మోకాళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక రోజూ వ్యాయామం చేసేటప్పుడు 10 15 నిమిషాలు వెనక్కి నడిస్తే.. ఎముకలు దృఢంగా తయారవుతాయట. బోలు ఎముకల వ్యాధి బారినుంచి తప్పించుకోవచ్చుట. మామూలు వాకింగ్‌తో పోలిస్తే.. వెనక్కి నడవడం వల్ల కొలెస్ట్రాల్ ఎక్కువ మొత్తంలో కరుగుతుందట. రివర్స్ వాకింగ్.. మెదడు పనితీరుపై సానుకూల ప్రభావం చూపుతుంది. అందుకే, పిల్లలకూ ఇలా వెనక్కి నడవడం నేర్పించాలనీ, దానివల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. వారి ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని చెబుతున్నారు. అయితే, మొదట్లో వెనక్కి నడవడం కష్టంగానే ఉంటుంది. రోజూ 10 %-% 15 అడుగులు వెనక్కి నడుస్తూ.. ఆ తర్వాత పెంచుకుంటూపోతే అలవాటు అవుతుంది.

## సూప్‌లతో ఫ్లూ తగ్గుతుందా?



చలికాలంలో గొంతుకు, పొట్టకు హాయిగా ఉంటుందని చాలామంది సూప్‌లను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. అయితే వేడివేడిగా కడుపులోకి జారే ఈ సూప్‌లు ఆరోగ్యానికి ఏమైనా మేలు చేస్తాయంటారా? అసలు సూప్‌లో ఏముంటుంది? చలికాలంలో సూప్‌లు తాగడం అన్నది కేవలం హాయినిచ్చే అంశమే కాదు, ఆరోగ్యాన్నీ అందిస్తుంది. వాతావరణం చల్లగా ఉండే ఈ సమయంలో జీవక్రియ మందగించి పెద్దగా ఆకలివేయదు. అలాంటప్పుడు సూప్ తాగడం ద్వారా సులభంగా పొట్ట నిండటంతోపాటు ఆకలి కూడా పెరుగుతుంది. దీనివల్ల మరింత ఆహారాన్ని తీసుకోగలం. వేడి వేడిగా ద్రవ రూపంలో ఉండే ఈ సూప్‌లు జీర్ణ వ్యవస్థను చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. అంతేకాదు, రకరకాల కూరగాయలతో చేసే ఈ ద్రవాలలో పీచులు ఎక్కువ. తిన్నది బాగా అరిగేందుకు, విసర్జక వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు ఇవి సాయపడతాయి. విభిన్న రకాల ఆకుకూరలు, కూరగాయల మిశ్రమంగా తయారయ్యే సూప్‌లలో ప్రొటీన్, విటమిన్-సి, డి, జింక్, బీటా కెరాటిన్‌లాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శ్లేష్మం అధికంగా ఏర్పడకుండా సాయపడతాయి. జలుబులాంటి ఫ్లూలు అధికంగా వచ్చే సమయంలో వివిధ విటమిన్లు, మినరళ్లు, సూక్ష్మ పోషకాల సమాహారం అయిన సూప్‌లు తాగడం వల్ల వాటి నుంచి రక్షణ పొందొచ్చు. బోన్ బ్రాత్ ఆధారిత సూప్‌లు తాగడం వల్ల ఎముకలకు బలాన్నిచ్చే కాల్షియం, మెగ్నీషియంలాంటి ఖనిజ లవణాలు లభిస్తాయి. అలాగే సూప్‌లకు పనీర్, సోయాబీన్, శనగలు, పెసర్లు లాంటివి జోడించడం వల్ల అందులో ప్రొటీన్ కూడా చేరుతుంది. దీంతో ఇది శరీరానికి మరింత బలమైన ఆహారంగా మారుతుంది. చికెన్‌ను జోడించినా మాంసకృత్తులు అధికంగా శరీరానికి అందుతాయి. దాల్చిన చెక్క, ఆకు, మిరియాల పొడిలాంటి దినుసులు దీనికి సుగంధంతోపాటు మరిన్ని సుగుణాలను జోడిస్తాయి. అల్లం, వెల్లుల్లిలాంటివీ ఉండటంతో రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇక, ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూప్‌లు మంచి ఎంపిక. మొత్తంగా, చలికాలానికి సూప్‌లు ఆరోగ్యపు దుప్పటి లాంటివి అన్నమాట!

## చీమల దండు నేర్పే ట్రాఫిక్ పాఠాలు!



చీమలకూ ట్రాఫిక్ సెన్స్ ఉంటుందని, అవి సమన్వయంతో, తెలివిగా ప్రయాణిస్తాయని ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ ట్రెంటోకు చెందిన పరిశోధకులు గుర్తించారు. ప్రొఫెసర్లు మార్కో గెరియ్యేరి, నికోలా పుగ్నో నేతృత్వంలో చీమలదండు ప్రయాణంపై నిర్వహించిన అధ్యయనం వివరాలు 'ట్రాన్స్‌పోర్టేషన్ రిసెర్చ్ ఇంటర్‌డిసిప్లీనరీ పెర్స్‌పెక్టివ్స్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. డీప్ లెర్నింగ్ ద్వారా చీమల ప్రయాణతీరును గమనించారు. ప్రయాణంలో చీమలు ప్లాటూన్‌గా ఏర్పడటం వంటి అనేక వ్యూహాలు పాటిస్తాయని, ఒకే వేగంతో వెళ్తాయని పరిశోధకులు గుర్తించారు. ఎంత రద్దీ ఉన్నా జామ్‌లు కానివ్వవని, ఓవర్‌టెక్ చేయవని తేల్చారు. మన రోడ్లపై వాహనాలు వెళ్లినట్టుగానే చీమలు సైతం ఇరు దిశల్లో ప్రయాణిస్తాయని పేర్కొన్నారు. జామ్‌లను నివారించేందుకు చీమలు అనుసరిస్తున్న పద్ధతులను పట్టణాల్లో ట్రాఫిక్ జామ్‌ల నియంత్రణకు వినియోగించవచ్చని పరిశోధకులు సూచించారు. సెల్ఫ్ డ్రైవ్ వాహనాల తయారీలో చీమల ప్రయాణ వ్యూహాన్ని జోడించి సవాళ్లను అధిగమించొచ్చని పేర్కొన్నారు.

## సింగిల్ డోస్‌తో బ్రెస్ట్ క్యాన్సర్‌కు చెక్!



రొమ్ము క్యాన్సర్ చికిత్స కాలాన్ని గణనీయంగా తగ్గించే కొత్త కృత్రిమ అణువును అమెరికన్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఇలినాయిస్‌కు చెందిన పరిశోధకులు తయారు చేసిన ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవై అనే కృత్రిమ అణువుకు సంబంధించిన వివరాలు అమెరికన్ కెమికల్ సొసైటీ ప్రచురించే ఏసీఎస్ సెంట్రల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈస్ట్రోజెన్ రెసెప్టార్ పాజిటివ్(ఈఆర్ పాజిటీవ్) బ్రెస్ట్ క్యాన్సర్ బాధితుల చికిత్సకు ఈ కృత్రిమ అణువును వినియోగించవచ్చని, ఒకే డోస్‌తో ఇది చిన్న క్యాన్సర్ కణతులను అంతమొందిస్తుందని, పెద్ద కణుతులను తగ్గిస్తుందని పరిశోధకుడు పాల్ హెర్జెన్‌రోథర్ తెలిపారు. రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో దాదాపు 70 శాతం మందికి ఈఆర్ పాజిటివ్ క్యాన్సర్ ఉంటుందని అంచనా. వీరికి శస్త్రచికిత్స చేసిన తర్వాత దాదాపు 5 -10 ఏండ్ల పాటు హార్మోన్ థెరపీ అందించాలి.

### సైడ్ ఎఫెక్ట్స్ సమస్య లేకుండా..

ఇలా ఎక్కువకాలం హార్మోన్ థెరపీ చేయడం వల్ల రక్తం గడ్డకట్టడం, కండరాల నొప్పి, లైంగిక సమస్యలు, అలసట వంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. వీటి వల్ల 20-30 శాతం మంది రోగులు మధ్యలోనే చికిత్సను వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ కణాలను అంతం చేసేందుకు 2021లో పాల్ హెర్జెన్‌రోథర్ బృందం ఈఆర్ఎస్ఓ అనే కృత్రిమ అణువును తయారు చేసింది. అయితే,దీనితోనూ సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ ఉండటంతో పలు మార్పులు చేసి ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవైను తయారుచేశారు. ఎలుకలకు ఒకే డోస్ ఇవ్వగా చిన్న కణతులు అంతమయ్యాయి. పెద్ద కణతులు కూడా క్షీణించాయి. మనుషులపై దీని ప్రభావాన్ని తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు.

# రక్తహీనత సమస్య ఉందా వీటిని తింటే రక్తం ఎక్కువగా తయారవుతుంది



ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్య చాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### జున్ను, బ్రౌన్ రైస్..

జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

### పాలకూర జ్యూస్..

రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

### దానిమ్మ పండ్లు..

దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది. తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

# తాటిబెల్లంలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు రోజూ తినాల్సిందే



మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం రోజూ అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. బేకరీ పదార్థాలు, జంక్ ఫుడ్, నూనె పదార్థాలు, స్వీట్లను ఎక్కువగా తింటున్నారు. దీని వల్ల రోగాల బారిన పడుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఇక ప్రకృతి మనకు అందిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో తాటి బెల్లం కూడా ఒకటి. దీన్ని మనం రహదారుల పక్కన చూడవచ్చు. చాలా మంది తాటిబెల్లాన్ని విక్రయిస్తుంటారు. అయితే తాటి బెల్లంను అది ఉన్న రంగు కారణంగా చాలా మంది ఇష్ట పడరు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తాటి బెల్లంను ఇప్పుడే తినడం మొదలు పెడతారు. అన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది.

### రక్తహీనతకు ఔషధం..

తాటిబెల్లంలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో రక్తం ఎక్కువగా తయారవుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి తాటిబెల్లం చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. రోజువారి ఆహారంలో తాటిబెల్లాన్ని తింటుంటే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే ఇందులో మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా నరాల బలహీనత తగ్గుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తాటిబెల్లంను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీంతో కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా చూసుకోవచ్చు.


### ఎముకల ఆరోగ్యానికి..

తాటిబెల్లంలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. తాటిబెల్లంలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారికి తాటిబెల్లం ఒక వరం అనే చెప్పవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. తాటిబెల్లాన్ని మహిళలు తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో దెబ్బ తిన్న కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో స్త్రీలలో వచ్చే సమస్యలు తగ్గుతాయి.

### జీర్ణ సమస్యలకు..

తాటిబెల్లంలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మలబద్దకం, అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడి క్యాన్సర్‌ను నివారించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అలాగే తాటిబెల్లంను తింటే పొడి దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక టీస్పూన్ తాటిబెల్లం తినడం వల్ల మైగ్రెయిన్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అధిక బరువును తగ్గించేందుకు ఈ బెల్లం ఎంతగానో పనిచేస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక తాటి బెల్లం మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చి వాడండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఉన్నది ఒకటే జిందగీ



సంపాదించడం తెలిసినవాళ్లకు ఖర్చు చేయడంపై కూడా అవగాహన ఉండాలి. లేకపోతే ఆదాయం పేరుకుపోతుంది కానీ, ఆనందం మీకు చిక్కకుండా ఎక్కడో కూరుకుపోతుంది! పొదుపు చేసిన సొమ్ము, మదుపు చేసిన మొత్తం మీ ముందుతరాలకు ఇచ్చేస్తే.. మీ తలరాతకు పరులు కూడా జాలిపడే పరిస్థితి వస్తుంది. జీవిత చరమాంకంలో అయినా, ఖుషీ చేయకపోతే ఎలా? ఉన్నది ఒక్కటే జిందగీ! మీ లైఫ్ సుఖాంతం కావాలంటే.. సంపాదించింది ప్లాన్డ్‌గా ఖర్చు చేయడమే మార్గం! ప్రతి మనిషి జీవితం గందరగోళంగానే మొదలవుతుంది. తల్లి కడుపు నుంచి బయటపడగానే ఏడ్చేస్తాం. అది ప్రకృతి ధర్మం కాబట్టి%ొ% తెలియకపోయినా పాటిస్తాం. ఆకలి కాగానే తల్లిపాలు తాగుతాం. అది సృష్టివింత కాబట్టి.. తెలియకుండానే చేసేస్తాం. పెరిగి పెద్దయ్యేకొద్దీ మనలో ఆలోచనలు మొదలవుతాయి. చేయాల్సింది చేయకుండా ఉండటానికి ప్రయత్నిస్తాం. చేయకూడనివి చేయాలని తాపత్రయపడతాం. అలా తప్పుల మీద తప్పులు చేస్తూ పెరిగి పెద్దవుతాం. ఏళ్లొచ్చాక ఎక్కడ తప్పు చేసినా చెల్లుతుందేమో కానీ, ఆర్థిక విషయాల్లో పొరపాట్లకు తావిస్తే, జీవితం గ్రహపాటుగా మిగిలిపోతుంది. సంపాదించడం చేతకాని వాళ్లు తప్పు చేసే ఆస్కారం ఉండదు. దురదృష్టాన్ని నిందించుకుంటూ, ఇతరుల అదృష్టంపై ఏడుస్తూ భారంగా కాలం వెళ్లదీస్తుంటారు. వీళ్లను బాగు చేయడం ఎవరి తరమూ కాదు! కానీ, బాధ్యతగా బతుకుతూ, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ, కష్టాలకు ఎదురొడ్డి నిలబడి ఒకస్థాయికి చేరుకుంటారు కొందరు. ఈ క్రమంలో కోరికలు చంపుకుంటారు, కష్టాలకు ఎదురీదుతారు, రూపాయి రూపాయి పోగు చేసి సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకుంటారు. జీవితం అంతా కుటుంబం కోసం పనిచేసిన ఈ వ్యక్తులు.. తమకంటూ ఓ లైఫ్ ఉందని అర్థం చేసుకోరు. అలా అర్థం చేసుకున్నవాళ్లు.. ఇదిగో ఈ పార్థసారథి గారిలా జిందగీని ముచ్చటగా ఎంజాయ్ చేస్తారు.

అందుకు ఆయనేం కోట్లు ఖర్చు చేయలేదు. ఒక్కటంటే ఒక్క కోటి రూపాయలు పదిలం చేశాడు. పార్థసారథి ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసేవాడు. పిల్లలను బాగా చదివించాడు. సర్వీసులో ఉన్నప్పుడే పిల్లల పెళ్లిళ్లు అయిపోయాయి. కొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. కూతురు, అల్లుడూ బ్యాంకులో పనిచేస్తారు. రెండేండ్ల కిందట రిటైర్ అయ్యాడు. శేష జీవితం మనవలు, మనవరాళ్లతో ఎంజాయ్ చేయాలని ఫిక్సయ్యాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కలిపితే రూ.కోటి దాకా వచ్చాయి. ఈ మొత్తాన్ని ఏం చేయాలో పార్థసారథికి అర్థం కాలేదు. అప్పటికే ఇల్లు ఉంది. ఒకటి రెండు ఆస్తులున్నాయి. పిల్లలకు తండ్రి సొమ్ము కావాలన్న ఆశ లేదు. 'ఈ కోటి ఏం చేయాలంటూ?' నా సలహా అడిగారు. జీవితం అంతా కష్టపడిన ఆయన్ను 'ఈ కోటి రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారా?' అని అడిగాను. ముందు కంగారుగా చూసినా.. తర్వాత తేరుకొని 'ఓ ఎస్' అన్నారు. ఈ కోటి రూపాయలను కరిగించకుండా.. జీవితాన్ని ఎంజాయ్ చేసే మార్గం ఉందని చెప్పడంతో.. ఆశ్చర్యంగా చూశారు. ఆ కోటి రూపాయలూ హైబ్రిడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయమని చెప్పాను. ఏటా మే 1వ తేదీన ఆ కోటిపై వచ్చే రిటర్న్స్ మొత్తాన్నీ రూపాయి మిగల్చకుండా విత్‌డ్రా చేసి, ఖర్చు చేయాలనే షరతును ఆయన అంగీకరించారు. అలా ఏడాది (2023-24) తిరిగే సరికి ఆ కోటి రూపాయలపై అచ్చంగా రూ.30 లక్షల రిటర్న్స్ వచ్చింది (మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ ఒడుదొడుకులకు లోబడి ఉంటాయి. అన్నిసార్లూ ఇలా రూ.30 లక్షలు వస్తాయన్న గ్యారెంటీ లేదు. కొన్నిసార్లు తక్కువ రావొచ్చు, అసలేం రాకపోవచ్చు కూడా! అయినా ఈ సొమ్ము వెకేషన్ నిమిత్తం కాబట్టి రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే దీని మీద ఆధారపడి లేరు కదా!). అంత పెద్ద అమౌంట్‌ను ఏం చేయాలని మళ్లీ అడిగారు. ఫ్యామిలీతో ఇంటర్నేషనల్ వెకేషన్‌కి వెళ్లమని చెప్పాను. కుటుంబంతో పదిరోజులు రెండు దేశాలు చుట్టొచ్చారు పార్థసారథి. అప్పటికి రూ.30 లక్షల్లో సగమే ఖర్చయ్యాయి. 'దీన్ని ఏం చేయమంటారు?' అని మళ్లీ సలహా కోరారు. 'కొడుకు, కోడలు, కూతురు, అల్లుడిని పిల్లలతో సహా డిన్నర్‌కు పిలిచి, ఇకపై నేను ఉన్నంత వరకు మీ పిల్లల చదువు ఖర్చు ఎంతైనా బాధ్యత నాదేనని' చెప్పమన్నాను! మార్కెట్ క్రాష్ అయినా, దీర్ఘకాలంలో మీ పెట్టుబడి పదిలంగా ఉంటుంది. రిటర్న్స్‌లో కొంత కోత పడుతుందేమో అంతే! తన పూర్తి పరివారంతో ఏడాదికి ఒక దేశం చుట్టేస్తూ జాయ్‌ఫుల్‌గా లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు పార్థసారథి. మనవలు, మనవరాళ్లనూ చదివిస్తూ మలిసంధ్యలో భారం అనుకోకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందరికీ ఇంత ఈజీగా సొల్యూషన్ దొరక్కపోవచ్చు. కానీ, విదేశాల్లో 'డై విత్ జీరో' కాన్సెప్ట్ ఎప్పట్నుంచో ఉంది. పోయేలోపు ఉన్నదంతా ఖర్చు చేసి లైఫ్ ఎంజాయ్ చేయడమన్నమాట. అలాగని జల్సాలకే ఖర్చు పెట్టాలన్న నియమం లేదు. నలుగురికీ సాయం చేయొచ్చు. పదిమంది ఆకలి తీర్చొచ్చు. ఇలా మీ కష్టార్జితం మీ ఇష్టం వచ్చినట్టు వెచ్చించడం అన్నమాట! పార్థసారథి కూడా ఈ సూత్రాన్నే ఎంచుకున్నారు. వారసులకు ఇవ్వాల్సింది ఆస్తుల మూటలు కాదు. మంచి భవిష్యత్తు. బుద్ధిమంతులు ఏ ఆస్తీ ఇవ్వకున్నా.. హాయిగా బతికేస్తారు. బుద్ధిహీనులకు ఏడు తరాలకు సరిపడా ఆస్తి ఇచ్చినా ఊడ్చిపడేస్తారు. సో, మీ కష్టార్జితాన్ని ఎలా వినియోగిస్తారో ఇక మీ ఇష్టం!!

# సేతానం ఉరికి.. సర్కారే తలారి




ఆదిలాబాద్ అన్నదాత తెలంగాణకు ఏదో చెప్పాలనుకున్నాడు. ఆ అమరుడైన దేవ్‌రావు ఇంతకీ మనకేం చెప్పాలనుకున్నాడు..? చెట్టుపై వాలిన పిట్ట ప్రాణాలకు ప్రమాదమొచ్చిందని చెప్పదలుచుకున్నాడా? పంట పొలాల్లో మిడతల దండు మాటేసిందని మనలందరినీ హెచ్చరించదలిచాడా? ఇదేదో తెలిపేందుకే, దేవ్‌రావు బలవన్మరణానికి బ్యాంకును వేదికగా చేసుకున్నాడు. తెలంగాణ నేల మీద అన్యాయంపై తిరుగుబాటు అనేది చారిత్రక సహజత్వం. భోళాతనం, బెబ్బులి గుణం రెండూ ఒకే ఒంట్లో ఒదిగి ఉండే మనుషుల సమూహం తెలంగాణ. ఆ స్వభావంతోనే దేశంలోనే వైవిధ్యమైన చరిత్రను తెలంగాణ సొంతం చేసుకున్నది. మరీ ముఖ్యంగా మన రైతాంగానిది రాజీలేని జీవన సౌందర్యం. సద్ది మూటల్లో ఉద్యమాలను బతికించడం దగ్గరి నుంచి, స్వయం పాలనలో సిరులను పండించడం వరకు ఇక్కడి మట్టి మనుషులది ఒడువని చరిత్ర. నిజానికి రైతు సహజ సిపాయి కదా! అపాయాలపై, వైపరీత్యాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగినవాడు. మట్టికి, మేఘానికి మధ్య, నీటికి, విత్తుకు నడుమ అడ్డంపడే కంచెలపై సంపూర్ణ జ్ఞానం రైతులకు ఉంటుంది. ఈ సహజ సిపాయి, అసహజ మరణాన్ని ఆహ్వానించడం వెనుక ఏ ఆవేదనాగ్ని ఉంటుందో తెలంగాణకు గతానుభవం నేర్పించే ఉన్నది. వ్యవస్థలపై విశ్వాసం ఆవిరైనప్పుడు, చావులోనూ సందేశాన్ని, ధిక్కారాన్ని ప్రదర్శించే సమాజం తెలంగాణ. పదేండ్ల కిందట ఊర్ల మెడకు వేలాడిన ఉరితాళ్లు, పురుగుల డబ్బాలు మోగించిన చావు మేళాలు స్వయం పాలనలో మాయమవ్వడంతో చాలామంది యాది మరిచారు. కానీ, దేవ్‌రావు ఆత్మహత్యలో నాటి మరణ మృదంగం మళ్లీ చాటింపు వేసింది. కాంగ్రెస్ సర్కార్ మోసాన్ని బ్యాంకులోనే బట్టలిప్పి నగ్నంగా నిలబెట్టి, ఊపిరి వదిలిన దేవ్‌రావు ఉదంతం జరిగి 24 గంటలు కూడా గడవకముందే, అదే ఆదిలాబాద్ జిల్లాలో రాథోడ్ గోకుల్ అనే మరో గిరిజన రైతు రుణఘాతానికి రాలిపోయాడు. ఇలా రేవంత్ రెడ్డి సర్కార్ ఏడాది పాలనలో 406 మంది రైతులు బలవన్మరణానికి బలైపోవడం ఎంత దారుణం? ఏడాదిలోనే తెలంగాణ ఎద పగలడం ఆవేదన కలిగిస్తున్నది. వాస్తవానికి ఆత్మహత్యలు లేని తెలంగాణనే కాదు, దేశం అవసరాలకూ ఆదరువుగా రాష్ట్రాన్ని నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. వ్యవసాయంలో విశ్వాసాన్ని పండించి, పల్లెల్లో పండుగల ప్రభంజనం సాకారం చేసింది. కేసీఆర్ ప్రభుత్వం రగిలించిన వ్యవసాయ విప్లవం వల్ల 2014కు మునుపు కోటి ఎకరాల్లో కూడా పొడవని విత్తులు, 2023 నాటికి 2.68 కోట్ల ఎకరాల్లో పచ్చని పంటగా విస్తరించింది. రాష్ట్ర ఏర్పాటు నాడు 68 లక్షల టన్నుల వరి ధాన్యం మాత్రమే ఉత్పత్తి అయితే, 2023 నాటికి 350 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగి, దేశంలోనే రికార్డ్‌ను మన రాష్ట్రం నమోదు చేసింది. తడి ఎండి తంగేడు పూల చెట్లు కూడా మొలవని ఎడారుల్లా మారిన పొలాలు, ఆకు పచ్చని పైటను తొడుక్కోవడం వెనుక కేసీఆర్ సర్కార్ పడ్డ శ్రమ ఇప్పుడు చాలామందికి అర్థమవుతున్నది. ఈ ప్రభుత్వం మా కోసమే అనే విశ్వాసం కలిగిస్తే, రైతులు రత్నాలు పండిస్తారు. అదే అన్నదాతలకు ఇది సవతి తల్లి ప్రేమ చూపుతున్న సర్కార్ అనేది మదిలో పడితే, ఒడ్డున పడ్డ చేపలా విలవిలలాడిపోతారు. ప్రేమగల్ల ప్రభుత్వానికీ, మోసకారి సర్కార్‌కు మధ్య వ్యత్యాసాన్ని నేడు తెలంగాణ రాష్ట్రం కండ్లారా చూస్తున్నది. 24 గంటల ఉచిత విద్యుత్తు కోసం రూ.36,899 కోట్లు, రైతుబంధు కోసం రూ.73 వేల కోట్లు, బీమా కోసం 6,861 కోట్లు, వరిధాన్యం కొనుగోలు కోసమే 1,34,768 కోట్లు, ఇతర పంటల సేకరణకు రూ.11,439 కోట్లు, విత్తనాల ఎరువుల రాయితీకి రూ.983 కోట్లు, రుణమాఫీ అమలుకు రూ.30 వేల కోట్లు ఇలా ఖజానాను రైతాంగానికి వెన్నెముకగా నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. సాగు నీటికి ఊటబాయిలా రాష్ట్రాన్ని మార్చేందుకు రూ.1,76,000 కోట్లు ఖర్చుచేసింది. కేసీఆర్ సర్కార్ తీసుకున్న ఎన్నో సాహసోపేత చర్యల వల్ల రైతుల కన్నీరు ఆగి, రాష్ట్రం పంటను కన్నది. పదేండ్లలో విభజన సమస్యలు, కరోనా, పెద్దనోట్ల రద్దు, కేంద్ర కొర్రీలు ఇలా ఎన్నో అవాంతరాలు సలుపుతున్నా, బీఆర్ఎస్ ప్రభుత్వం, తన భుజానికెత్తుకున్న నాగలిని కిందకి దించనేలేదు. ఇవన్నీ గతంలో రాసినా, చెప్పినా ఎందుకో చాలామంది చెవికెక్కకపోయేది. కానీ, ఏడాది గడిచాక, విశ్వాస ఘాతుకానికి అలవోకగా వొడిగతున్న రేవంత్‌రెడ్డి సర్కార్ తీరును రుచి చూసిన తర్వాత, నేడు అందరికీ మనసున పడుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నమ్మబలికిన రుణమాఫీ గ్రామాల్లో ముప్పై శాతం కూడా కాక, రైతు భరోసా అసలుకే రాక, సర్వేలు, డిక్లరేషన్ ఫారమ్‌ల డ్రామాలు చూడలేక రైతుల గుండెలు మండుతున్నాయి. రైతులు ఏ ఉపద్రవాన్నైనా ఎదుర్కొంటారు కానీ సర్కార్ వెన్నుపోటును అసలుకే జీర్ణించుకోలేరు. అందువల్లనే రాష్ట్ర రైతాంగం రగిలిపోయింది. ఏడాది ఎగ్గొట్టి, స్థానిక సంస్థల ఎన్నికల కోసం కొర్రీలతో రైతులు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా అందిస్తామంటున్నారు. ఉపాధి హామీ ప్రకారం 29 లక్షల జాబ్ కార్డు దారులకు ఎలాంటి భూమి లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 20 రోజుల పనిదినాల నిబంధన పేరిట 19 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసాను ఎగ్గొట్టే ఎత్తులు వేస్తున్నారు. ఇట్లా అన్ని హామీలకు కొర్రీలు పెడుతూ, కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఎన్నికల కోసం కాకమ్మ కథలు వల్లిస్తూనే ఉన్నది. ఒక మెతుకు చేతిలోకి తీసుకొని, బువ్వ ఉడికిందో లేదో చెప్పేసే వ్యవసాయదారులు, ఏడాది ఎగవేతల ఏలుబడిని అనుభవించిన తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఇంకా విశ్వసిస్తారా? అసలు మాయముంతెరగని విన్యాసాల సర్కార్ అని అర్థమైపోయిన తర్వాత అన్నదాతలకు భరోసా ఎలా కలుగుతుంది? గ్యారెంటీలే కాదు నీటి కటకట, ఎరువుల కొరత ఇలా ఎన్నో ఇక్కట్లను ఈ ఏడాది అందరూ చవిచూశారు. పైగా ఆలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు ఫార్మాల పేరిట, రకరకాల కారణాలు చెప్పి, రైతుల భూములకే ఎసరు పెట్టే ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. నిన్నటికి నిన్న నాగర్‌కర్నూల్ జిల్లా మైలారంలో మైనింగ్ ముప్పును ఎదిరించినందుకు గ్రామస్థులందరినీ అరెస్ట్ చేశారు. వారికి అండగా నిలబడిన పౌర హక్కుల సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిది నియంత సర్కార్ అని బీఆర్ఎస్ మాత్రమే కాదు హక్కుల సంఘాలు సైతం ఈసడించుకుంటున్నాయి. వీటన్నింటికి పరాకాష్ఠగా గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ రైతులకు దూరం చేసే పన్నాగాలు పన్నుతున్నారు. కాళేశ్వరంపై ఏడాది కాలంగా జరుగుతున్న దాడి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై నిర్లక్ష్యం వెనుక హస్తం సర్కార్‌ను పురిగొల్పుతున్న అదృశ్య హస్తం మరొకటి ఉన్నదని అర్థమైపోతున్నది. ఎందుకిదంతా? ఎవరి కోసం ఈ పనులన్నీ? రైతులు రాలిపోతుంటే, సింగపూర్ రంగుల లోకం కథలు చెప్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తీరు దారుణం. తెలంగాణ ప్రాధాన్య రంగాలను పండబెడుతూ, ఊహల్లో ఊరేగమంటున్న కాంగ్రెస్ సర్కార్ విధానం విడ్డూరంగా ఉన్నది. రైతులు, విద్యార్థుల బలవన్మరణాలు, అక్రమ అరెస్టులు, ఎన్‌కౌంటర్లు ఇలా తెలంగాణను మళ్ళీ దారి తప్పిస్తున్నారు. సర్కారే సేతానం ఉరికి తలారి పాత్ర పోషిస్తుండటం ప్రజలలో వేదనాగ్నిని రాజేస్తున్నది. ఇవన్నీ చూసిన తర్వాత రాబోయే రోజుల్లో రైతులకు, రాష్ట్రానికి మరింత ముప్పు పొంచి ఉన్నదనేది అర్థమైపోతున్నది. బహుశా మనల్నందరినీ మేల్కొనమని హెచ్చరించేందుకే కాబోలు, బ్యాంక్ సాక్షిగా రైతు దేవ్‌రావ్ కన్నుమూశాడేమో? కాంగ్రెస్ సర్కార్ నమ్మబలికిన రుణమాఫీ గ్రామాల్లో ముప్పై శాతం కూడా కాక, రైతు భరోసా అసలుకే రాక, సర్వేలు, డిక్లరేషన్ ఫారమ్‌ల డ్రామాలు చూడలేక రైతుల గుండెలు మండుతున్నాయి. రైతులు ఏ ఉపద్రవాన్నైనా ఎదుర్కొంటారు కానీ సర్కార్ వెన్నుపోటును అసలుకే జీర్ణించుకోలేరు. అందువల్లనే రాష్ట్ర రైతాంగం రగిలిపోయింది. ఉపాధి హామీ ప్రకారం 29 లక్షల జాబ్ కార్డు దారులకు ఎలాంటి భూమి లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 20 రోజుల పనిదినాల నిబంధన పేరిట 19 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసాను ఎగ్గొట్టే ఎత్తులు వేస్తున్నారు. ఇట్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం కాకమ్మ కథలు వల్లిస్తూనే ఉన్నది.

## బార్లీ గింజలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి

ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం తినడంతోపాటు రోజూ యోగా లేదా వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే ఎలాంటి వ్యాధులు రాకుండా 100 ఏళ్లు జీవించవచ్చని చాలా మందికి అర్థం అవుతోంది. అందుకనే ఆరోగ్యకరమైన మార్గాల వైపు చూస్తున్నారు. అయితే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పలు రకాల ఆహారాలు కూడా ఎంతగానో దోహదపడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు అనేక విధాలుగా మేలు జరుగుతుంది. అయితే అలాంటి ఆహారాలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. కానీ చాలా మందికి వాటి గురించి తెలియదు. వాటిల్లో బార్లీ గింజలు కూడా ముఖ్యమైనవే అని చెప్పవచ్చు.

**మలబద్దకం తగ్గుతుంది..**

బార్లీ గింజలు మనకు మార్కెట్‌లో లభిస్తాయి. వీటిని బీర్ తయారీకి ఉపయోగిస్తారని అందరికీ తెలిసిందే. అయితే బార్లీ గింజలను నీటిలో మరిగించి ఆ నీళ్లను రోజూ తాగుతుంటే ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బార్లీ గింజలను గుప్పెడు తీసుకుని 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఈ నీళ్లను వడకట్టి ఒక గ్లాస్ మోతాదులో రోజూ ఉదయం, సాయంత్రం తాగాలి. రెండు సార్లు తాగలేమని అనుకునేవారు రోజుకు 1 గ్లాస్ తాగవచ్చు. బార్లీ గింజల నీళ్లు చప్పగా ఉంటాయి. కనుక రుచి కోసం ఆ నీటిలో తేనె, నిమ్మరసం వంటివి కలిపి కూడా తాగవచ్చు. ఇలా బార్లీ గింజల నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది.



**హార్ట్ ఎటాక్ రాదు..**

బార్లీ గింజల నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. బార్లీ గింజల నీళ్లను సేవిస్తుంటే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే ఈ నీళ్లను సేవిస్తుండడం వల్ల షుగర్ లెవల్స్‌ను కూడా తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.

# ట్రంప్ ప్రకంపనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో విడత అధికార పగ్గాలను చేపట్టిన తొలి రోజే తన పాలన ఎలా ఉండబోతున్నదో రుచి చూపించారు. అదుపు తప్పి అదే పనిగా పేలుతున్న తుపాకీలోంచి తూటాలు వెలువడినట్టుగా ఆయన అధ్యక్ష ఫర్మానాలను శరపరంపరగా వెలువరించారు. ఒకటి కాదు, రెండు కాదు 78 ఫర్మానాలు. బరబరా వాటిపై సంతకాలు గెలికేసి, 'తాంబూలాలు ఇచ్చేశాను ఇక తన్నుకు చావండి' అన్నట్టుగా పెన్నులను సభికుల పైకి విసిరేశారు. ఒక్కో ఫర్మానా ఒక్కో సంచలనం. అన్నీ సుదూర పర్యవసానాలు కలిగినవే. ముఖ్యంగా భారతీయులకు ప్రత్యేకించి విపత్కరమైనవి కూడా వాటిలో ఉన్నాయి. అందులో అత్యంత కీలకమైంది జన్మతః పౌరసత్వ రద్దు నిర్ణయం. డజన్ల కొద్దీ జారీచేసిన ఫర్మానాల్లో అమెరికాను అంతర్గతంగానూ, బయటి ప్రపంచాన్ని అతలాకుతలం చేసేవి చాలానే ఉన్నాయి. అమెరికా పూర్వవైభవ పునరుద్ధరణ నినాదంతో గెలిచిన ట్రంప్ శరణార్థులను ప్రత్యేకించి లక్ష్యంగా చేసుకుంటారనే అనుమానాలు నిజమయ్యాయి. ప్రస్తుతానికి వారి ప్రవేశాన్ని తాత్కాలికంగా స్థగితం చేశారు. మెక్సికో సరిహద్దులకు సైన్యాన్ని తరలించి మరీ కట్టుదిట్టం చేశారు. ప్యారిస్ పర్యావరణ ఒప్పందం నుంచి, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి ఉపసంహరించుకుంటూ తీసుకున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు గురవుతున్నది. ఇది విశ్వవేదికలపై సభ్యదేశంగా అమెరికా తన బాధ్యతల నుంచి తప్పుకోవడం తప్ప మరోటి కాదు. మగ, ఆడ తప్ప మూడో లింగమనేది గుర్తించబోమనేది మరో తిరోగామి చర్య. అమెరికా సామాజికంగా సాధించిన ముందంజను ఇది నిర్వీర్యం చేస్తుంది. ఇండియా సహా బ్రిక్స్ దేశాలు డాలర్‌ను పక్కన పెట్టే ఆలోచనను ఆచరణలో పెడితే వంద శాతం టారిఫ్ పెంచుతాననేది మరో దుందుడుకు నిర్ణయం. వీటన్నిటి వల్ల భారత్ స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడి ఒక్కరోజే లక్షల కోట్ల సంపద ఆవిరి కావడం గమనార్హం. ట్రంప్ తీసుకున్న తీవ్ర నిర్ణయాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు చైనా, యురోపియన్ యూనియన్ ట్రంప్ టారిఫ్ బెదిరింపులను తప్పుబట్టాయి. అవి రక్షణవాద వాణిజ్య విధానాల కిందకు వస్తాయని విమర్శించాయి. ఇంకోవైపు అనేక ఫర్మానాల్లోని అంశాలు అసలు అధ్యక్ష కార్యనిర్వాహక పరిధిలోకి రావనే మాట కూడా న్యాయనిపుణుల నుంచి వినిపిస్తున్నది. ఉదాహరణకు దాదాపు వందేండ్లకు పైగా అమల్లో ఉన్న జన్మతః పౌరసత్వ సంప్రదాయాన్ని తోసిపుచ్చుతూ తీసుకున్న నిర్ణయం న్యాయ పరిశీలనలో నిలవగలదా? అనేది ప్రశ్న. ఈ సరికే హక్కుల సంఘాలు కేసులు వేయడం గమనార్హం. ఒకప్పుడు అమెరికా ఐసోలేషనిస్టు విధానాలు అనుసరిస్తూ ఒంటికొమ్ము సొంటికాయలా ప్రపంచ పరిణామాలకు దూరంగా ఉండిపోయేది. కానీ రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత అగ్రరాజ్యంగా, ఆర్థిక, సైనికశక్తిగా ఎదగడంతో భూమి మీదగల సమస్త దేశాలతో అనుబంధం పెనవేసుకుపోయింది. వాణిజ్య ప్రయోజనాల కోసం దానిని బలిచేయడం సమర్థనీయం కాదు. ప్రపంచ శాంతి, సమృద్ధిలో అమెరికా తనవంతు సానుకూల పాత్ర పోషించాల్సి ఉన్నది.

# అమెరికాలో భారతీయం ఆగమాగం!



అమెరికా సంయుక్త రాష్ట్రాలు. ఏకైక అగ్రరాజ్యం పేరు ఇది. అనేక జాతుల సమాహారంగా ఇది విలసిల్లుతున్నది. 'వలసొచ్చిన వారి దేశం'గా దీనికి మరో పేరున్నది. జర్మనీ నుంచి అమెరికా వచ్చి స్థిరపడిన ఒక కుటుంబ వారసుడు డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా రెండోసారి జనవరి 20న ప్రమాణం చేయడంతో ప్రపంచంలో అతి గొప్ప ప్రజాస్వామ్యంగా, ఉదారవాద రాజ్యంగా అమెరికాకు ఉన్న పేరు మరింతగా బలహీనపడటానికి బలమైన బీజం పడింది. అమెరికా గడ్డపై పుట్టిన వారందరికీ పౌరసత్వం ఇచ్చే (రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన) చట్టాన్ని ట్రంప్ రద్దు చేయడం అమెరికా ఒక దేశంగా అవతరణకు దారితీసిన ప్రజాతంత్ర మానవతా మూల సూత్రాలకు విరుద్ధం. డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా కిందటేడాది నవంబర్ మొదటి వారంలో ఎన్నికైనప్పటి నుంచీ ప్రపంచ ప్రజల్లో ముఖ్యంగా భారతీయుల్లో ఏర్పడిన భయాందోళనలు నిజమైనవేనని తేలిపోయింది. అమెరికా వచ్చి స్థిరపడేవారిలో మొదటి రెండు స్థానాల్లో ఉన్న భారతీయులకు ట్రంప్ ఆదేశాలు శరాఘాతంగా మారుతున్నాయి. ప్యారిస్ పర్యావరణ పరిరక్షణ ఒప్పందం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, బ్రిక్స్ దేశాల సరుకులపై నూరు శాతం సుంకాల ప్రతిపాదన సహా మొదటిరోజే 26 ఆదేశాలు ట్రంప్ జారీచేసి భయోత్పాతం సృష్టించారు. మొత్తం 42 అధ్యక్ష 'ఆదేశాల'తో ఇతర దేశాల ప్రజలను బెంబేలెత్తించారు. పూర్వ అధ్యక్షుడు జో బైడెన్ గతంలో ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేసి కొత్త 'ఇనుప తెర' పాలనకు తెరతీశారు. దాదాపు వందేండ్ల క్రితం ట్రంప్ పూర్వీకుల దేశం జర్మనీలో అవతరించిన నియంత అడాల్ఫ్ హిట్లర్ పోకడల దిశగా నేడు అమెరికా పయనిస్తున్నదా? అనే అనుమానం ఆయన తాజా నిర్ణయాలను బట్టి కలుగుతున్నది. 18వ శతాబ్దం చివరలో మానవాళికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విలువను చాటిచెప్పిన ఫ్రెంచ్ విప్లవానికి స్ఫూర్తినిచ్చిన స్వాతంత్ర్య సమరం సాగిన అమెరికాలోనే ఇలాంటివి జరుగుతున్నాయా? ఇంతటి అమానవీయ నిర్ణయాలకు, చర్యలకు అవకాశాల 'స్వర్గం' అమెరికా ఎలా వేదిక అవుతున్నది? అసలు ట్రంప్ నిర్ణయాలు, ఆదేశాలు న్యాయ పరీక్షకు నిలుస్తాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మానవాళి ఆలోచనల రూపురేఖలు మారడానికి దోహదం చేసిన 19వ శతాబ్దపు రాజనీతి తత్వవేత్త కారల్ మార్క్స్ అమెరికా భవితవ్యం గురించి వేసిన అంచనా తప్పేమో అనే సంశయం కలుగుతున్నది. 'ఎలాంటి చారిత్రక మోతబరువు లేని అమెరికా ఎప్పటికీ మెరుగైన రాజ్యంగా మనగలుగుతుంది. ఐరోపా దేశాలకు అలాంటి అవకాశం లేదు' అంటూ ఆయన ఒక వ్యాసంలో అభిప్రాయపడ్డారు. అమెరికా మొదటి నుంచీ ఐరోపా దేశాలకు చెందిన శ్వేత జాతీయుల రాకను ఎక్కువ ఆహ్వానించింది. అమెరికాలో కొన్నేండ్లు నివసించాక శ్వేత జాతేతరులకు పౌరసత్వం పొందే అవకాశం 20వ శతాబ్దం ప్రథమార్థంలో మాత్రమే అనేక న్యాయ పోరాటాల ద్వారా వచ్చింది. భారత సంతతికి చెందిన తొలి వ్యక్తి భగత్‌సింగ్ థిండ్‌కు సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత 1935లో అమెరికా కాంగ్రెస్ శాసనం ద్వారా పౌరసత్వం లభించింది. అయితే, డాక్టర్లు, ఇంజినీర్ల వంటి నిపుణుల అవసరం పెరగడంతో 1965లో ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ పాలనలో ఇతర దేశాల వారి రాకకు అడ్డంకులుగా ఉన్న నిబంధనలను అమెరికా సర్కారు తొలగించింది. అప్పటి నుంచి భారతీయ వైద్యులు, ఉన్నత ప్రతిభాపాటవాలున్న నిపుణులు అమెరికా వెళ్లి స్థిరపడటం వేగం పుంజుకున్నది. 1990ల చివరలో బాగా ఊపందుకున్న ఐటీ విప్లవంతో విదేశీ కంప్యూటర్ సైన్స్ నిపుణులకు అమెరికాలో డిమాండ్ పెరిగింది. దీంతో భారతీయులు పెద్ద సంఖ్యలో అగ్రరాజ్యం పోయి అక్కడ శాశ్వత నివాసం ఉండటానికి హెచ్-1బీ వీసాలు, గ్రీన్‌కార్డ్ చివరికి పౌరసత్వం ఉపయోగపడుతున్నాయి. విదేశీ నిపుణులకు జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో నాలుగింట మూడొంతులు భారతీయ ప్రొఫెషనల్స్‌కే దక్కడం ఆనవాయితీగా మారింది. అలాగే అమెరికాలోని వందల విశ్వవిద్యాలయాల్లో చదువుకొనే అంతర్జాతీయ విద్యార్థుల్లో సైతం సింహభాగం భారతీయులే కావడంతో అట్లాంటిక్ మహా సముద్రం ఆవల ఉన్న ఈ విశాల దేశం భారతీయులకు ముఖ్యంగా తెలుగువారికి రెండో గమ్యస్థానంగా అవతరించింది. ఎక్కువ మంది హెచ్-1బీ వీసా కింద వెళ్లిన భారతీయులు, ఇతర దేశాల ఉద్యోగుల దంపతులకు గ్రీన్‌కార్డ్ పౌరసత్వం రావడానికి ముందు అమెరికాలో పుట్టిన పిల్లలకు ఆటోమేటిక్‌గా పుట్టుకతో (జన్మతః) వచ్చేది. ఇప్పుడు ఈ వెసులుబాటును ట్రంప్ రద్దు చేయడం అమానవీయ చర్యగా పరిగణిస్తున్నారు. అమెరికా సంపద సృష్టిలో జనాభాలో ఒకటిన్నర శాతం భారతీయుల కృషి ఉన్నది. 1960ల్లో అమెరికా వీసా విధానాలు సరళతరం కావడం నుంచీ ఇప్పటివరకూ ఇండియా నుంచి అమెరికాకు విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్నిరకాల జనం వలసలు పెరగడంతో దాదాపు 35 కోట్లున్న అమెరికా జనాభాలో వారి శాతం 1.47 శాతానికి (దాదాపు 50 లక్షల మంది) పెరిగింది. అమెరికాలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటైన జార్జియా నగరం అట్లాంటాలోని ప్రతి ఐదుగురు డాక్టర్లలో ఒకరు భారతీయుడు ఉన్నాడంటే భారతీయుల వలసలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# డయాబెటిస్ ఉందా అయితే ఈ పండ్లను తినండి షుగర్ దెబ్బకు దిగి వస్తుంది




ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ చాలా మందికి వస్తోంది. అస్తవ్యస్తమైన జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా ఆందోళన బారిన పడుతున్నారు. దీంతోపాటు ఒత్తిడి కూడా తీవ్రంగా ఉంటోంది. ఇవి డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు అవుతాయి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా డయాబెటిస్ వచ్చేందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే షుగర్ వచ్చినవారు డాక్టర్ సలహా మేరకు మందులను వాడడంతోపాటు ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**బెర్రీలు..**

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్లాక్ బెర్రీలు తదితర బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగానే ఉంటుంది. అంటే ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవన్నమాట. కనుక ఈ బెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపులోకి తేవచ్చు. అలాగే రోజుకు ఒక యాపిల్ పండును తినడం వల్ల కూడా షుగర్ తగ్గుతుంది. యాపిల్ పండ్లలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక షుగర్‌ను తగ్గించేందుకు యాపిల్ పండ్లను కూడా తినవచ్చు.

**చెర్రీ పండ్లు..**

పియర్స్ అనే పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక ఈ పండ్లను తింటున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే నారింజ, గ్రేప్ ఫ్రూట్, నిమ్మ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో విటమిన్ సి, సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అలాగే చెర్రీ పండ్లను కూడా తినవచ్చు. ఇవి తియ్యగా ఉంటాయి కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

**కివి పండ్లు..**

పీచ్ అనే పండ్లలో ఫైబర్, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కాబట్టి ఈ పండ్లను తింటున్నా కూడా డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. అదేవిధంగా ప్లమ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు కివి పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. కనుక షుగర్ పేషెంట్లకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ద్రాక్షలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఇలా పలు రకాల పండ్లను తరచూ తింటుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘళ్లుఘళ్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

### దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

### భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రిలు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహనికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గినృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూచినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో తడిసి ముద్దయ్యింది. సహజంగా స్త్రీలందరూ తీవ్రంగా దుఃఖిస్తున్నారు కానీ కాస్త ఎక్కువగా ఏడ్చింది మాత్రం నారాంబతోపాటు రుద్రమదేవుడు! వెక్కివెక్కి ఏడ్చిన ఏకైక మగాడు!! కానీ, మరి కొన్నిరోజులలో ఓ వార్త రాజధానిలో పుట్టి పెద్దలను భయవిహ్వలులను చేసింది. గణపతిదేవుని పెద్ద కుమారుడు.. యువరాజు రుద్రమదేవుడు ఆడమగ కానీ నపుంసకుడు!!

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

### దాహం పెరుగుతుంది

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

### నోటి దుర్వాసన దీని లక్షణమే..

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

### మలబద్ధకం

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

### ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

### ఒంటి నొప్పులు..

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీస్కుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# ప్రేమంటే ఏమిటంటే



'జనవరి జయం జయం.. ఫిబ్రవరి పెండ్లికి పిలుపు' అని చిన్నప్పటి గేయం. వాలంటైన్ పుణ్యమా అని ఫిబ్రవరి అంతా ప్రేమికుల మాసంగా మారిపోయింది. ఈ నెల కోసం యువత ఏడాదంతా ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి, ప్రేమించిన వారితో సమయం గడపడానికి వాలెంటైన్ డేని చాలామంది ఓ ప్రత్యేకమైన సందర్భంగా భావిస్తారు. గిఫ్ట్‌లు, టూర్లు ప్లాన్ చేస్తారు. ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజులో ప్రపంచవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. గులాబీలు, చాక్లెట్లు, ఖరీదైన బహుమతుల కొనుగోళ్లతో అన్ని షాపులు బిజీ బిజీ. మనిషిని ఇంతలా వశపరచుకుంటున్న ఈ ప్రేమ ఎక్కడ మొదలవుతుంది? ఎన్ని రకాలుగా ఉంటుందో.. తెలుసుకుందాం.పరీక్షలఅప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య, అసిన్ 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది..' అంటూ ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ఒక్కరూ ప్రయత్నించలేదు. సైకాలజిస్టులు మాత్రం ఈ అంశంపైన దృష్టి సారించారు. న్యూయార్క్‌లోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మెడికల్ కాలేజ్‌కి చెందిన బినాక అస్విడో రొమాంటిక్ లవ్‌పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్నవారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫొటో చూపించినప్పుడు మెదడులోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీటీఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్.మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

### తొలి రోజుల్లో..

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలో కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజితమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్‌మెంట్ హార్మోన్లను విడుదల చేసి బంధం నిలబడేలా చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్టుగా చేస్తుంది. మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్స్ చెబుతుంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

### కెమికల్ గడబిడ ..

ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై హార్వర్డ్ మెడికల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు. ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం.. మోకాళ్లు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్‌లా ఉంటుంది. అందుకనే వాలంటైన్ రోజు చాక్లెట్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషిపై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫినెఫ్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారి చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకొంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.


### ఏడు రంగుల వాన

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్ బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉన్నట్టే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధతల కలయికలతో ఏడు రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో, నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్న వారికి అది ఒక ఎమోషన్‌లా కాకుండా, మోటివేషన్‌లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకువెళ్తుంది.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లు వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!" అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీళ్లైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో



టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

# విపణిలోకి స్కోడా కైలాక్ ఎస్‌యూవీ

ప్రారంభ ధర రూ.7.89 లక్షలు



ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా స్కోడా..కైలాక్ మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ కారు ప్రారంభ ధర రూ.7.89 లక్షలుగా నిర్ణయించింది. 1.0 టీఎస్‌ఐ ఇంజిన్‌తో తయారైన ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 19.68 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. క్లాసిక్, సిగ్నిచర్, సిగ్నిచర్ం, ప్రిస్టేజ్ వంటి నాలుగు రకాల్లో లభించనున్న ఈ కారుకు 5 స్టార్ రేటింగ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, 25 బలమైన భద్రత ఫీచర్లు ఉన్నాయని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రా జనేబా తెలిపారు. కేవలం 10.5 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 188 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ కారుపై మూడేండ్లు లేదా లక్ష కిలోమీటర్ల వ్యారెంటీ సదుపాయాన్ని కల్పిస్తున్నది.

# ట్రంప్ ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా నష్టపోయాయి. అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ పరస్పర సుంకాల సమరానికి కాలుదువ్వుతున్నట్టు సంకేతాలు రావడంతో మదుపరులు ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే అమ్మకాల ఒత్తిడిలోకి జారుకోగా.. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ రెండూ పెద్ద ఎత్తున క్షీణించాయి. సెన్సెక్స్ 824.29 పాయింట్లు లేదా 1.08 శాతం కోల్పోయి 76వేల స్థాయికి కింద 75,366.17 వద్ద ముగియగా, నిఫ్టీ 263.05 పాయింట్లు లేదా 1.14 శాతం పడిపోయి 23వేల స్థాయికి దిగువన 22,829.15 వద్ద స్థిరపడింది. దీంతో గత ఏడాది జూన్ నుంచి ఈ స్థాయిల్లోకి సూచీలు క్షీణించడం ఇదే తొలిసారైనట్టైంది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 922.87, నిఫ్టీ 305.30 పాయింట్లు పతనమయ్యాయి.

**9.28 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

ఈ ఒక్కరోజే బీఎస్‌ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,28,229.09 కోట్లు హరించుకుపోయింది. చివరకు రూ.4,10,23,624.90 కోట్ల వద్ద ఆగింది. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ 3.51 శాతం, మిడ్‌క్యాప్ 2.68 శాతం మేర నష్టపోయాయి. ఐటీ, టెక్నాలజీ, మెటల్, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, చమురు-గ్యాస్ షేర్లు 3.31 శాతం నుంచి 2.41 శాతం వరకు నష్టపోయాయి. ఇదిలా ఉంటే ఈ ఏడాది మొదలు బీఎస్‌ఈలో ఇన్వెస్టర్ల సంపద 32 లక్షల కోట్లకుపైగా కరిగిపోయింది.

# హట్సన్ జహీరాబాద్ ప్లాంట్ విస్తరణ




అరుణ్ ఐస్‌క్రీం పేరుతో ఐస్‌క్రీం ఉత్పత్తులను విక్రయిస్తున్న హ్యాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్.. జహీరాబాద్ ప్లాంట్ సామర్థ్యాన్ని భారీగా పెంచుకున్నది. గతంలో రోజుకు లక్ష కిలోల ఐస్‌క్రీంలను ఉత్పత్తి అవుతున్న ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని 1.27 లక్షల కిలోలకు పెంచుకున్నట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌జీ చంద్రమోగన్ తెలిపారు. దీంతో ఈ యూనిట్ దేశంలో అతిపెద్ద ఐస్‌క్రీం యూనిట్ కావడం విశేషమన్నారు. దీంతో గ్రూపు టర్నోవర్ బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అలాగే హైదరాబాద్‌లోని సూరారం వద్ద రోజుకు 2.8లక్షల లీటర్ల పాలను కలుపుకోని 20 ప్లాంట్లలో రోజుకు 32 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నదని చెప్పారు.

# కెనరా బ్యాంక్ లాభం 4,104 కోట్లు



ప్రభుత్వరంగ ఆర్థిక సేవల సంస్థ కెనరా బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,104 కోట్ల స్టాండలోన్ నికర లాభాన్ని గడించింది. ఆదాయం పుంజుకోవడం, నిరర్థక ఆస్తులు తగ్గిపోవడంతో అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,656 కోట్ల లాభంతో పోలిస్తే 12.25 శాతం పెరుగుదల నమోదైందని వెల్లడించింది. బ్యాంక్ ఆదాయం కూడా రూ.32,334 కోట్ల నుంచి రూ.36,114 కోట్లకు ఎగబాకినిట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. స్థూల నిరర్థక ఆస్తుల విలువ 4.39 శాతం నుంచి 3.34 శాతానికి దిగొచ్చాయని, అలాగే నికర నిరర్థక ఆస్తుల విలువ కూడా 0.99 శాతం నుంచి 0.89 శాతానికి తగ్గినట్టు బ్యాంక్ ఎండీ, సీఈవో కే సత్యనారాయణ రాజు తెలిపారు.

**బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 2.85 శాతం తగ్గి రూ.9,149 కోట్లకు పరిమితమైంది.**

**బ్యాంక్ గ్లోబల్ డిపాజిట్లు 8 శాతం పెరిగి రూ.13.69 లక్షల కోట్లకు చేరుకోగా, గ్లోబల్ అడ్వాన్స్‌లు 10 శాతం అధికమై రూ.10.49 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం బ్యాంక్ గ్లోబల్ బిజినెస్ రూ.24.19 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.**

# చైనీస్ డీప్‌సీక్ యాప్ సంచలనం

# అమెరికా కంపెనీలకు ట్రంప్ వార్నింగ్




న్యూయార్క్: డీప్‌సీక్ యాప్.. అమెరికాలో సంచలనం సృష్టిస్తోంది. చైనాకు చెందిన ఆ కొత్త తరహా ఏఐ యాప్.. వారం క్రితమే మార్కెట్లోకి రిలీజైంది. కానీ ఆ యాప్ అమెరికా మార్కెట్‌తో పాటు ప్రపంచదేశాల్లో మార్కెట్లను షేక్ చేస్తున్నది. డీప్‌సీక్ టెక్నాలజీ.. అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొలుపులాంటిదని దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. లేజర్ ఫోకస్‌తో కాంపిటీషన్‌పై దృష్టి పెట్టి విజయం సాధించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన డీప్‌సీక్ యాప్ తన ప్రత్యర్థులను వెనక్కి నెట్టేసింది. చాట్‌జీపీటీని కూడా డీప్‌సీక్ యాప్ వెనక్కి నెట్టేసింది. అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఫ్రీగా డౌన్‌లోడ్ చేసిన యాప్‌గా డీప్‌సీక్ నిలిచింది. డీప్‌సీక్ టెక్నాలజీతో.. అమెరికా ఏఐ ఇండస్ట్రీ ఆందోళనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. తక్కువ ఖర్చుతో తయారైన డీప్‌సీక్ ఏఐ యాప్‌తో.. అమెరికా స్టాక్‌మార్కెట్‌లో ప్రకంపనలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ వణికిపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మేటిగా భావించిన ఎన్విడియా కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. ఒక్కసారిగా ఆ కంపెనీ 500 బిలియన్ల డాలర్లు కోల్పోయింది. అనేక టెక్నాలజీ కంపెనీల షేర్లు కూడా సోమవారం ట్రేడింగ్‌లో పతనం అయ్యాయి. అయితే ఆ రోజునే తమపై సైబర్ దాడి జరిగినట్లు డీప్‌సీక్ కంపెనీ వెల్లడించింది. తన లేటెస్ట్ మోడల్‌పై డీపీసీక్ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. జానుస్-ప్రో-7బీ మోడల్ .. ఇమేజ్ జనరేషన్‌లో అత్యద్భుతంగా పనిచేస్తుందని పేర్కొన్నది. ప్రత్యర్థులు ఓపెన్‌ఏఐ, స్టెబిలిటీ ఏఐ కన్నా మెరుగ్గా జానుస్ మోడల్ ఉందని డీప్‌సీక్ తెలిపింది. డీప్‌సీక్‌కు చెందిన చాట్‌బాట్ యాప్‌ను జనవరి నెలలో డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వాట్ ఈజ్ డీప్‌సీక్ అని ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చ్ జరుగుతోంది. కోట్లాది సంఖ్యలో నెట్ యూజర్లు ఆ యాప్ గురించి అన్వేషిస్తున్నారు. డీప్‌సీక్ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. చైనాకు చెందిన టిక్‌టాక్ యాప్ తర్వాత మళ్లీ.. డీప్‌సీక్ గురించి ఎక్కువగా చర్చిస్తున్నారు. ప్రస్తుతం చైనాలో కొత్త సంవత్సర వేడుకలు సాగుతున్నాయి. చైనీస్ సోషల్ మీడియాలో ఏఐ, డీప్‌సీక్.. ట్రెండింగ్ టాపిక్‌గా నడుస్తోంది. కొత్త ఇయర్‌కు డీపీసీక్ పెద్ద గిఫ్ట్ అని చైనీయులు భావిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో పాపులర్ అయిన టిక్‌టాక్‌ను మైక్రోసాఫ్ట్ సంస్థ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ తెలిపారు.

# బీమాకు పన్ను సుస్తీ.. ఈసారి

# బడ్జెట్‌లోనైనా ఊరట లభించేనా?

## ఆరోగ్య బీమా, ఔషధాలపై పన్నుల భారం తగ్గించాలన్న డిమాండ్లు




ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాలు ఈసారి బడ్జెట్‌పై భారీ అంచనాల్నే పెట్టుకున్నాయి. సగటు మనిషి సైతం ఖరీదెక్కిన వైద్య చికిత్సల నుంచి ఉపశమనాన్ని ఆశిస్తున్నాడు. ఈ క్రమంలోనే రాబోయే బడ్జెట్‌లో ఔషధాలపై పన్నులను తగ్గించాలని, ఆరోగ్య బీమాపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కు సంబంధించి పడుతున్న భారాన్ని కట్టడి చేయాలన్న డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. దేశంలో ఇప్పటికీ చాలామందికి ఆరోగ్య బీమా లేదన్న విషయాన్ని ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ కూడా గుర్తుచేస్తున్నది. పన్నులకు కోత పెడితే అందరికీ సులువుగా బీమా ప్రయోజనాలు అందుతాయంటున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. నిర్మలా సీతారామన్‌కు ఇది ఎనిమిదో బడ్జెట్ కానుండగా, వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారుకు రెండోది. అయితే గత ఏడాది ఎన్నికల నేపథ్యంలో ఈ దఫాకు ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కానున్నది.

**ప్రోత్సాహకాలివ్వాలి...**

ప్రజారోగ్య సదుపాయాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, ప్రైవేట్ రంగానికి ఇతర ప్రోత్సాహకాలను అందిస్తే సామాన్యులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు దక్కుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరో గ్య సంరక్షణ సేవలపై ఇన్‌పుట్ జీఎస్టీని తగ్గించాలంటున్నారు. ప్రీమియంలతో పోల్చితే వాటి క్లెయింల విలువ ఎక్కువని, కాబట్టి బీమా ఇండస్ట్రీకి ప్రోత్సాహకాలు లభిస్తే బాగుంటుందని చెప్తున్నారు.

**సెక్షన్ 80డీ...**

ఐటీ చట్టంలోని సెక్షన్ 80డీ కింద ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబ ఆరోగ్య బీమా కొనుగోలుపై 25,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు. ఒకవేళ ట్యాక్స్‌పేయర్ వయసు 60 ఏండ్లు దాటితే ఇది రూ.50,000గా ఉన్నది. అలాగే తల్లిదండ్రుల కోసం తీసుకునే ఆరోగ్య బీమాకూ మరో రూ.25,000 వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వారి వయసు 60 ఏండ్లు దాటితే ఈ ప్రయోజనం రూ.50,000. మొత్తంగా ఆరోగ్య బీమాలకు ఏటా చేసే చెల్లింపుల్లో గరిష్ఠంగా లక్ష రూపాయలదాకా పన్ను మినహాయింపులు తీసుకోవచ్చు. అయితే ద్రవ్యోల్బణం దృష్ట్యా ఎక్కువ ప్రయోజనాలున్న సమగ్ర పాలసీలనే ఇప్పుడు తీసుకోవాల్సి వస్తున్నది. వాటి ప్రీమియంలూ ఎక్కువే. అందుకే ఈసారి బడ్జెట్‌లో ఈ పన్ను మినహాయింపులను ఇంకా పెంచాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాగా, సెక్షన్ 80డీడీ కింద ట్యాక్స్‌పేయర్స్ తమపై ఆధారపడిన దివ్యాంగుల వైద్య చికిత్సకు చేసే చెల్లింపులకుగాను ఏటా రూ.1.25 లక్షలదాకా పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వ్యక్తిగత వైద్య చికిత్స ఖర్చులకూ సెక్షన్ 80డీడీబీ కింద లక్ష రూపాయల వరకు క్లెయిం చేసుకోవచ్చు.



**ఎస్బీఐ నివేదిక..**

ఇక టర్మ్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ, పన్నుల మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లు 5, 12 శాతం మించకుండా నిర్ణయం రావచ్చని తెలుస్తున్నది. ప్రస్తుతం 18 శాతం పడుతున్నది. కాగా, 'టర్మ్/పూర్తి జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ లేదా ఎలాంటి పన్నులు ఉండరాదు' అని ఎస్బీఐ తమ రిపోర్ట్‌లో పేర్కొన్నది. ఎన్‌పీఎస్‌కు వీలుగా పాత/కొత్త పన్ను విధానాల్లో జీవిత, ఆరోగ్య బీమా కోసం ప్రత్యేకంగా పన్ను మినహాయింపు రూ.25,000, 50,000 ఉండాలంటున్నది. ఇదే క్రమంలో ఏపీవై, పీఎం-ఎస్‌వైఎం, పీఎం-కేఎంవై, ఎన్‌పీఎస్-ట్రేడర్లు వంటి అన్ని ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీములను ఒకే గొడుగు కిందకు తీసుకురావచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి.

**పాత పన్ను విధానానికి స్వస్తి?**

ప్రస్తుతం ఆదాయ పన్ను చెల్లింపుదారులకు పాత, కొత్త పన్ను విధానాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఐదేండ్ల కిందట కొత్త పన్ను విధానాన్ని పరిచయం చేసిన కేంద్ర ప్రభుత్వం.. ఏటా దాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తూ రకరకాల ప్రోత్సాహకాలు, మినహాయింపుల్ని ఇస్తున్న సంగతీ విదితమే. ఈ క్రమంలో పాత పన్ను విధానాన్ని పూర్తిగా పట్టించుకోవట్లేదన్నా అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలుకనున్నారన్న అంచనాలున్నాయి. దీనివల్ల ఇకపై ఒకే పన్ను విధానం ఉండనున్నది. ఆయా సెక్షన్ల కింద వివిధ రకాల పెట్టుబడులు, పొదుపు, ఖర్చులపై ట్యాక్స్‌పేయర్స్ పాత పన్ను విధానంలో పన్ను మినహాయింపుల్ని క్లెయిం చేసుకోవచ్చు. కానీ కొత్త పన్ను విధానంలో ఇవేవీ ఉండవు. వార్షిక ఆదాయం నిర్ణీత పరిమితి దాటిందంటే ఏ మినహాయింపులకు తావు లేకుండా అందరికీ ఆయా శ్లాబుల ప్రకారం పన్నులు వర్తిస్తాయి. మరోవైపు పాత పన్ను విధానాన్ని ఒకేసారి ఎత్తేయకుండా, రెండేండ్ల తర్వాత రైద్దె పోతుందన్న నిర్ణయాన్ని ఈసారి బడ్జెట్‌లో ప్రకటించవచ్చన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఏదిఏమైనా పాత పన్ను విధానాన్ని తొలగిస్తే మదుపు, పొదుపులకు పెద్దగా ఎవరూ ఆసక్తి కనబర్చకపోవచ్చన్న వాదనలు వస్తుండటం గమనార్హం. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులకు నష్టమేనంటున్నారు. ఇక ట్యాక్స్‌పేయర్స్ ఐటీఆర్‌లను దాఖలు చేసేటప్పుడు కొత్త పన్ను విధానమే డీఫాల్ట్‌గా సెలక్ట్ ఉంటుంది. దీన్ని గుర్తించి పాత పన్ను విధానాన్ని ట్యాక్స్‌పేయర్సే ఎంచుకోవాలి. లేదంటే ఐటీ రిటర్నులు కొత్త పన్ను విధానంలోనే ఫైలింగ్ జరిగిపోతాయి.

# ఏఐ పవర్డ్ ఫీచర్లతో లావా యువ స్మార్ట్.. రూ.6000లకే లభ్యం




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లో సోమవారం లావా యువ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మద్దతుతో 13-మెగా పిక్సెల్ డ్యుయల్ కెమెరా సెటప్‌తో వస్తున్నదీ స్మార్ట్ ఫోన్. రూ.10 వేల లోపు ధరకే అందుబాటులో ఉంటుంది. 60 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.75 అంగుళాల స్క్రీన్‌తో వస్తుంది. లావా యువ స్మార్ట్ ఫోన్ ఇంట్రడ్యూసరీ ధర రూ.6000గా ప్రకటించింది లావా ఇంటర్నేషనల్. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లోనూ లభిస్తుందీ లావా యువ స్మార్ట్ ఫోన్. గ్లాసీ బ్లూ, గ్లాసీ లావెండర్, గ్లాసీ వైట్ కలర్ ఆప్షన్లలో వస్తున్న ఈ ఫోన్‌పై ఏడాది వారంటీ, ఫ్రీ సర్వీస్ ఎట్ హోం అందిస్తుంది. యూనిసోక్ 9863ఏ ఒక్టోకార్ ప్రాసెసర్, 3జీబీ ం 3జీబీ (వర్చువల్) ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ అందుబాటులో ఉంటుంది. మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో 512 జీబీ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 గో వర్షన్‌పై పని చేస్తుందీ ఫోన్. లావా యువ స్మార్ట్ ఫోన్ ఎల్‌ఈడీ ఫ్లాష్‌తోపాటు 13 %-% మెగా పిక్సలె డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఏఐ పవర్డ్, హెచ్‌డీఆర్ మద్దతుతో పోర్ట్రెట్, నైట్ మోడ్‌లకు మద్దతుగా నిలుస్తుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. స్లో మోషన్ వీడియో, ఏఐ మోడ్స్ ఉంటాయి. డ్యుయల్ 4జీ వోల్ట్, వై-ఫై 5,బ్లూటూత్ 4.2, ఓటీజీ సపోర్ట్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. 10వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఫేస్ అన్‌లాక్, క్యూఆర్ కోడ్ స్కానర్ బ్యాటరీ సేవర్ మోడ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com